18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 4 జనవరి 2025 | పేజీలు 11

## శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు పట్టువస్త్రంతో సత్కరించారు.



## పోర్టులు, ఎయిర్ పోర్టులలో అభివృద్ధికి బాటలు

**7 కొత్త ఎయిర్ పోర్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ, భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పైనా రివ్యూ**

**వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టులు రానున్నాయి. వీటిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ఆ ప్రాజెక్టులను గ్రౌండ్ చేసే పనులు మొదలు పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం ఎయిర్ పోర్టులను ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండగా పుట్టపర్తి ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్‌గా ఉంది. వీటికి తోడు భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ సిద్ధం అవుతోంది. అయితే పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులను తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలోనే కొన్ని ప్రాజెక్టులకు అడుగులు వేయగా తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పక్కన పెట్టింది. ఈ పరిస్థితుల్లో మళ్లీ వాటిని పట్టాలు ఎక్కించేందుకు, భవిష్యత్ అవసరాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎయిర్ పోర్టుల విస్తరణ, నిర్మాణంతో పాటు, కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్ష చేశారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వం కొత్తగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లి గూడెం, నాగార్జున సాగర్, తుని – అన్నవరం, ఒంగోలులో కొత్తగా ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయనుంది. కుప్పం ఎయిర్ పోర్ట్ కోసం ఫీజిబులిటీ రిపోర్ట్ సిద్ధం చేశారు. రెండు దశల్లో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరగనుంది. మొదటి దశలో 683 ఎకరాలు, 2వ దశలో 567 ఎకరాలు కలిపి మొత్తం 1,250 ఎకరాలు ఇప్పటి కే గుర్తించారు. అయితే దీనికి సమీపంలో ఐఎఎఫ్, హెచ్‌ఎఎల్, బెంగుళూరు ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్న కారణంగా ఎయిర్ స్పేస్ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవస రం ఉందని అధికారులు వివరించారు. ఈ కారణంగా దీనికి సంబంధిత వర్గాల నుంచి ఎన్‌వోసి తీసుకోవాల్సి ఉంది. శ్రీకాకుళం ఎయిర్‌పోర్టు విషయానికి వస్తే ఫీజిబు లిటీ సర్వే పూర్తయ్యింది. రెండు ఫేజుల్లో 1,383 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే భూ సేకరణ ప్రారంభం అయ్యింది. ఫేజ్ 1లో 680, ఫేజ్ 2లో 536 ఎకరాల్లో దీన్ని చేపట్టనున్నారు. దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మాణం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్ణయించారు. 1379ఎకరాల్లో నిర్మించాలని నాడు నిర్ణయించగా. అందులో 635 ఎకరాల




మిగతా 2లో

## ఆరూరు పసుపు దళానికి
# అతడే ఒక సైన్యం

**రాజకీయ చాణక్యంతో విపక్షంలోనూ అధికారం కైవసం**

**పార్టీయే ప్రాణంగా, ఎమ్మెల్యే ఆశయాలే శిరోధార్యంగా, అధినాయకుడు అడుగుజాడల్లో ఆరూరు పయనం**



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తన రాజకీయ ప్రస్థానంలో సంక్షోభాలకు ఎదురొడ్డారు. ఫలితం లేదు. పనయిపోయిందన్న ప్రతీసారీ ఉవ్వెత్తున పైకి లేచారు. సూటిపోటి మాటలు! ఆనవాళ్లే లేకుండా చేస్తామన్న హెచ్చరికలు! భౌతిక దాడులకు ఆ గుండె తట్టుకుంది. తిరగబడింది. నాడు, నేడు ముప్పేట దాడిని రాజకీయ చాణక్యంతో ఎదుర్కొన్న గిరిబాబునాయుడు ఆరూరు సెగ్మెంట్ పసుపు కోటకు అతడే ఒక సైన్యమని నిరూపించుకున్నారు. విపక్షంలోనూ బలపరీక్షకు సిద్ధమైచెయ్యెత్తి జైకొట్టి ఆరూరు సెగ్మెంట్లో సైకిల్ స్పీడ్ పెంచి తిరుగులేని మెజారిటీ సాధించి పసుపు జెండాను రెపరెపలాడించారు. తెలుగుదేశం పార్టీకి కంచు కోటైన ఆరూరులో 2019 ఎన్నికల తరువాత నెలకొన్న సమకాలీన రాజకీయ పరిస్థితులలో రాష్ట్ర,ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అధికార వైసిపి హవాలో సైతం సునాయాసంగా తన సతీమణి భార్గవిని ఆరూరు ఎంపీటీసీగా గెలిపించుకుని సత్తాచాటారు. గూడూరు నియోజకవర్గంలోనే తెలుగు దేశం పార్టీకి మణిహారంగా ఆరూరు భార్గవి జేజేలు అందుకుని,శభాష్ అనిపించు కున్నారు.పార్టీ పదవులు ఆశించని గిరినాయుడు స్థానిక క్యాడర్

మిగతా 2లో

## విద్యార్థులు విద్యా వైజ్ఞానిక నూతన పరిశోధనలు అవసరం

**కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నూతన ఆవిష్కరణల కోసం పరిశోధనలు ఆవశ్యకమని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం ఆర్ పిబి ఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలు రేకెత్తించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. సమాజ హితం కోసం వినియోగించుకునేలా ఆవిష్కరణ ఉండాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ఉత్పాదకతను పెంచుకు నేందుకు దోహదపడాలన్నారు. విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని పెంపొందించేందుకు తరచూ ఇటువంటి కార్యక్రమాలను పాఠశాల, మండల స్థాయిలలో తరచూ నిర్వహించాలని కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆవిష్కరణలను పరిశీలించిన కలెక్టర్ ప్రదర్శనలు ఆలోచన రేకెత్తించేలా ఉన్నాయని అభినందించారు. తాను చదువుకునే రోజులను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగినప్పుడే ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయని తెలిపారు. విద్యార్థి వ్యక్తిగత, విద్యార్థి సామూహిక, ఉపాధ్యాయ




మిగతా 2లో

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 50 మందికి రూ.5లక్షలు జరిమానా

**జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి, కేసుల వివరాలు వెల్లడించారు. తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 50 మంది ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000 చొప్పున మొత్తం 50 మందికి రూ:5,00,000 జరిమానా విధించారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

# స్టీల్ పరిశ్రమలో డిష్యుం డిష్యుం

## రంగంలోకి దిగిన రూరల్ సీఐ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పెన్నేపల్లి గ్రామంలో ఉన్న ఎంఎస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ నందు శుక్రవారం వేర్వేరు రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు ఒకరిపై మరొకరు దాడులు, ప్రతి దాడులకు పాల్పడ్డారు. రెండు రోజుల కిందట స్టీల్ ఫ్యాక్టరీలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనానికి భయాందోళనలకు లోనైనా కొందరు వలస కార్మికులు జీతాలు చెల్లిస్తే కంపెనీ వదిలి స్వగ్రామాలకు వెళ్ళిపోతామంటూ యాజమాన్యం ఎదుట నిరసనకు దిగారు. మరో ప్రాంతానికి చెందిన మరికొందరు కార్మికులు ప్రమాదకరమైన యంత్రాల వద్ద పనులు చేసేందుకు పూర్తిస్థాయి రక్షణ కవచాలు ఏర్పాటు చేయాలంటూ ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో మరికొందరు ఏదో విధంగా పనులు చేసుకుని జీవనం సాగించాలంటూ వాగ్వాదాలకు దిగారు. అది కాస్త తీవ్రస్థాయి ఘర్షణకు దారితీసింది. ఒకరిపై మరొకరు పిడుగుద్దులతో విరుచుకుపడ్డారు. సమాచారం అందుకున్న నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు హుటాహుటిన పరిశ్రమ వద్దకు చేరుకుని శాంతి భద్రతలను పరిరక్షించారు. పరిశ్రమలో సుమారు మూడు గంటల పాటు కార్మికులు డిష్యుం డిష్యుం చేసుకుంటున్న యాజమాన్యం మాత్రం తమకు పట్టదు అన్నట్లుగా సమాచారాన్ని బయటకు పొక్క కుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఫ్యాక్టరీలో చోటుచేసుకుంటున్న పేలుళ్లు, కార్మికుల దాడులు వెరసి గ్రామస్తులంతా భయాందోళనలు చెందుతున్నారు. దీంతో రంగంలోకి దిగిన నాయుడుపేట రూరల్ సీఐ సంఘమేశ్వరావు ఇరువురు వర్గాలను సర్దుపెట్టె ప్రయత్నం చేశారు.

# క్రికెట్ పోటీల విజేతలకు బముమతులు ప్రధానం

**గూడూరు మేజర్‌న్యూస్:** అల్లూరు ఆదిశేషారెడ్డి క్రెట్ స్టేడియంలో నిర్వహించిన అంతర కళాశాలల క్రికెట్ పోటీలలో విజేతలకు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ బహుమతులు ప్రధానం చేశారు. రోటరీ క్లబ్- గూడూరు క్రికెట్ క్లబ్ ఆద్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్‌రెడ్డి, ధశరధరామిరెడ్డి, మునిగిరీష్, అనిల్‌కుమార్, నాగేశ్వరారవు తదితరులు పాల్గొన్నారు.



**సిఎంఆర్‌ఎఫ్ పంపిణీ...** గూడూరు చర్చి కాంపౌండ్‌కు చెందిన అనిమి సుకుమార్‌కు ముఖ్యమంత్రి సమాయ నిధి నుంచి మంజూరైన రూ.59వేల చెక్‌ను బాధితుని అందచేశారు.

# కోడి పందెం స్థావరంపై పోలీసుల దాడి

**వాకాడు మేజర్ న్యూస్:** వాకాడుమండలం లో కోడి పందాల దాడుల్లో ముగ్గురుని అరెస్టు, వారి వద్ద రెండు కోళ్లు, 1200 రూపాయలు నగదు ను స్వాధీనం వాకాడు పోలీసులు చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు వాకాడు మండల పరిధిలోని కోడివాక గ్రామ సమీపంలో కోడి పందాలు జరుగుతున్నాయని సమాచారం రావడంతో, సమాచారం మేరకు శుక్రవారం వాకాడు ఎస్సై నాగబాబు తమ సిబ్బందిచే కోడిపందెం జరుగుతున్న స్థావరంపై దాడి జరపగా, ముగ్గురు పందెం గాళ్లను, రెండు కోళ్లను, 12 వందల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై నాగబాబు తెలిపారు.



# ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ మెంబర్‌గా నిరంజన్

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం, నిరంజన్ బాబుకు అరుదైన గౌరవం లభించింది. జాతీయ స్థాయి లో ఫార్మసీ కౌన్సిల్‌ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ సుమలత తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపికవ్వడం సంతోషదాయకమని తన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ప్రిన్సిపల్‌ని కళాశాల కరస్పాండెంట్ ఎం.సుమలత, బోధన సిబ్బంది, బోధ నేతర సిబ్బందితో ఘనంగా సత్కరించారు. విద్యార్థిని విద్యార్థులు నిరంజన్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# గాండ్ల కులస్తుల ఆత్మీయ సమావేశం

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణంలోని ఏ.వి.సి ఫంక్షన్ హాల్లో గాండ్ల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన గాండ్ల కులస్థుల ఆత్మీయ సమావేశం మాజీ ఎంపీపీ రాజేంద్ర, టి. కె షణ్ముగం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన పలమనేరు శాసన సభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... ఈ సందర్బంగా గాండ్ల కులస్థుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు మాజీ ఎంపీపీ రాజేంద్రన్, అమరేంద్ర బాబు, కౌన్సిలర్ కోదండరామయ్య, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ మురళీకృష్ణ ,జగన్ మోహన్, టిడిపి పట్టణ అధ్యక్షులుఆర్.బీ.సి. కుట్టి,టికే షణ్ముగం, గురు, వెంకటాచలం, గణేష్, మూర్తి, కేశవ పాల్గొన్నారు.



# ఆరూరు పసుపు దళానికి అతడే ఒకసైన్యం

(మొదటిపేజీ తరువాయి)

కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. పార్టీతో పాటు సామా జిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పండుగలు,పర్వ దినాల సందర్భంగా తనవంతుగా క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం దుస్తులు,స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తూ పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. పార్టీకి,ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్న ఆరూరు భార్గవి,గిరి నాయుడు దంపతులు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అడుగుజాడల్లో,స్థానిక శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆశయాలే శిరోధార్యంగా,పెద్దలు గంగా ప్రసాద్ కనసన్నల్లో, పార్టీ స్థానిక మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు సారధ్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రణాళిక బద్ధంగా,క్రియాశీలకంగా పని చేస్తామన్నారు. గిరి నాయుడు,భార్గవిల నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు,పార్టీ మెరుగైన ఫలితాల సాధనకు పునరంకితమై పనిచేస్తామని స్థానిక నాయకులు, కార్యకర్తలు పలువురు తెలిపారు.



# పోర్టులు, ఎయిర్ పోర్టులలో అభివృద్ధికి బాటలు

(మొదటిపేజీ తరువాయి)

భూసేకరణ టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేసింది. మరో 745 ఎకరాలు సేకరణ చేయాల్సి ఉంది. ఈ ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో బిపిసిఎల్ రిఫైనరీ వస్తోంది. వీటికి తోడు ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇది కార్గోకు, ఇండస్ట్రీకి ఉపయోగపడేలా మంచి ఎయిర్ పోర్టు అవుతుంది. అదే విధంగా శ్రీ సిటీ సెజ్ లో ఎయిర్ స్ట్రిప్ట్ తెచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. ఒంగోలు ఎయిర్ పోర్ట్ కోసం 657 ఎకరాలు గుర్తించారు. దీనిపై ఫీజిబులిటీ స్టడీ చేయాల్సి ఉంది. పల్నాడు జిల్లా పరిధిలో నాగార్జున సాగర్ వద్ద 1670 ఎకరాల్లో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో 500 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనికి ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలి. తాడేపల్లిగూడెం ఎయిర్ పోర్టు 1123 ఎకరాల్లో చేపట్టాలని నిర్ణయించారు. అయితే దీని సమీపంలో అటు రాజమండ్రి, ఇటు గన్నవరం ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దీంతో ఇక్కడ ఎయిర్ పోర్టు ఫీజిబులిటీని పరిశీస్తున్నారు. ఇకపోతే తుని-అన్నవరం మధ్య 757 ఎకరాల్లో ఎయిర్ పోర్టు తేలవాలని ప్రతిపాదించారు. అయితే ఈ ప్రాంతంలో రైల్వే లైన్, హైవే, వాటర్ బాడీ ఉందని అధికారులు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్, సిటీలు వస్తున్నాయని... ఆ ప్రాంతంలో ఎయిర్ పోర్టు అవసరం ఉందని సిఎం అన్నారు. అనకాపల్లి, కాకినాడ, విశాఖలకు దగ్గరలో ఈ ఎయిర్ పోర్టు వచ్చేలా చూడాలని సిఎం అన్నారు. అదే విధంగా... తాడిపత్రి ప్రాంతంలో ఒక ఎయిర్ పోర్టుకు అవకాశం ఉందని... దాన్ని కూడా పరిశీలించాలని సిఎం చంద్రబాబు సూచించారు. అనంతరం గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. టెర్మినల్ పనుల్లో నూతన డిజైన్లను అధికారులు సిఎం వద్ద ప్రదర్శించారు. కూచిపూడి నృత్యం, అమరావతి స్థూపాలు థీమ్ గా ఎయిర్ పోర్టు డిజైన్లు సిద్ధం చేశారు. ఈ పనులను 6 నెలల్లో పూర్తి చేసి జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని సిఎం సూచించారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల పురోగతిని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులతో పాటు ఏవియేషన్ యూనివర్సిటీ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎయిర్ పోర్టుల్లో ప్రైవేటు ఫ్లైట్స్ పార్కింగ్ అవసరాలు పెరుగుతాయని... వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని సిఎం సూచించారు.

# విద్యార్థులు విద్యా వైజ్ఞానిక నూతన పరిశోధనలు అవసరం

(మొదటిపేజీ తరువాయి)

విభాగాల్లో జిల్లాస్థాయి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విజేతలకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను ఆయన అందజేశారు.

కార్యక్రమంలో డివైఈవో ప్రభాకర్ రాజు, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్, ఎంఈఓలు భువనేశ్వరి, బాలయ్య, భాస్కర్, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, కృష్ణయ్య మాధవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిబండపల్లిలో రైతుల భూ సమస్యల పరిష్కార రెవెన్యూ సదస్సులు

**శాంతిపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సి బండపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సి బండపల్లి పరిధిలోని రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన రైతుల కొరకు శుక్రవారం రెవెన్యూ సదస్సును మండల తహశీల్దారు జి.శివయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని రైతులు తమ భూమికి సంబంధించిన వివిధ రకాల ఫిర్యాదులను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. మండల తహశీల్దారు జి.శివయ్య మాట్లాడుతూ రైతుల భూమికి సంబంధించిన ముటేషన్,రీ సర్వే 22ఎ,ఆర్ ఓ ఆర్ ల్యాండ్ గ్రాబింగ్, ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ మొదలైన సమస్యలపై ఎలాంటి సమస్యలు ఉన్న అర్జీ రూపంలో తెలిపితే తక్షణం పరిష్కారం చూపుతామన్నారు. ఈ రెవెన్యూ సదస్సు ద్వారా రైతుల నుండి 33 అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్, వీఆర్వో సుధాకర్, పంచాయతీ కార్యదర్శి ఎం హరీష్ కుమార్, ఎంపీటీసీ నామాలప్ప,ప్రకాష్, భాస్కర్,వామనమూర్తి, నాయకులు పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం హబ్‌గా కైగల్ ప్రాంతం అభివృద్ధి : ఎమ్మెల్యే

**పలమనేరు మేజర్ న్యూస్:** బైరెడ్డిపల్లి మండలంలోని కైగల్ జల ప్రాంతం పలమనేరు నియోజకవర్గానికే తలమానికంగా నిలబడనుందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. కైగల్ పంచాయతీ కేంద్రంలో జరిగిన రెవెన్యూ సదస్సులో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెవిన్యూ సమస్యలు అధికం కావడానికి వైకాపా ప్రభుత్వ నిర్ణయాలే కారణమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గ్రామంలోనూ కోకొల్లలుగా రెవిన్యూ సమస్యలు నెలకొన్నాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాడంతో పాటు ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ను సైతం తీసుకురావడం జరిగిందన్నారు. ఇక కైగల్ ప్రాంతంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ఎందుకంటే భవిష్యత్ లో ఈ ప్రాంతం పలమనేరులోనే తలమానికంగా నిలబడనుందని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటుతో పాటు టూరిజం హబ్ గా కైగల్ అభివృద్ధి చెందుతుందని ఇప్పటికే ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోవడమైందన్నారు. వీలైనంత త్వరగా కైగల్ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడమే గాక హంద్రీనీవాను అనుసందానంతో బైరెడ్డిపల్లి, వీ.కోట మండలాలకు తాగు తాగునీటికి ఇబ్బందులు ఉండబోవన్నారు. కాబట్టి ఇప్పుడు ప్రతి ఒక్కరు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిశోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, వీకోట మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, సీనియర్ నాయకులు రాంబాబు తదితరులున్నారు.



## వైభవంగా గొబ్బెమ్మ గ్రామ ఉత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా గొబ్బెమ్మ ఉత్సవవిగ్రహాన్ని పలు రకాలపుష్పాలతో శోభామయంగా అలంకరించి విశేష పూజల నిర్వహించి దీప దూప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం గొబ్బెమ్మ నగరోత్సవాన్ని కనులపండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్. ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం. ఆలయ అధికారులు. సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంజీ రెడ్డి

**రేణిగుంట, మేజర్ న్యూస్:** 2025 నూతన సంవత్సర సూర్య క్యాలండర్ ను ఆవిష్కరించిన రేణిగుంట టీడిపి నాయకులు, రేణిగుంట గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు ఎంజీ రెడ్డి శుక్రవారం ఆయన కార్యాలయంలో క్యాలండర్ ఆవిష్కరించి అనంతరం సూర్య యాజమాన్యానికి ఉమ్మడి, చిత్తూరు, జిల్లా పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ నాయకులు బులెట్ రాజు, సుమన్, పవన్, బాలాజి, ప్రభూ బీసీ నాయకుడు వెంకటాద్రి యాదవ్, రేణిగుంట బీజేపి నాయకులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో మహిళా కూలి మృతి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కేశవగుప్పం పంచాయతీ జీలవారి కండ్రిగకు చెందిన ముద్దుకృష్ణమ మందడి భార్య సరోజా(45) వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా గుండెపోటు రావడంతో ఆమె పంటపొలాల్లోనే కుప్పకూలి మృతి చెందింది. మృతురాలు తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు చేసుకూంది. ఈమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈమె మరణం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు దిగ్భ్రాంతికి గురైనారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి ఈశ్వర్ డిమాండ్ చేశారు.

## శివయ్య సేవలో ఖాదీవిలేజి చైర్మన్ కేకే చౌదరి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం కొరకు రాష్ట్ర ఖాది విలేజ్ ఇండస్ట్రీస్ చైర్మన్ కేకే చౌదరి విచ్చేశారు. వారికి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగనేని చెంచయ్యనాయుడు దర్శనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలాజీ రెడ్డి. రవి. తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో ఎన్నో సమస్యలకు పరిష్కారం

**డక్కిలి, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులు ద్వారా గ్రామాల్లో ఎన్నో సమస్యలు పరిష్కరించ బడ్డాని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. మండలం లోని మార్లగుంట, ఎల్లావజల పల్లి గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సుల్లో ఆయన మాట్లాడుతూ ముటేషన్లు, భూ సరిహద్దు సమస్య లు, భూ తగాదాలపై 50వరకు ఫిర్యాదులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న, సర్వేయర్ రాజగోపాల్, టీడీపీ నాయకులు కొండయ్య పాల్గోన్నారు.



## కాణిపాకం వరసిద్ధునికి విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్ హైదరాబాద్‌కు చెందిన శకుంతల అనేదాతలు 1లక్ష 116 రూపాయలు , ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి చేతులు మీదగా శుక్రవారం ఉదయం విరాళంగా అందజేశారు. ఈ విరాళ దాతలకు సూపరింటెండెంట్ కోదండపాణి స్వామి వారి దర్శన భాగ్యం కల్పించిన అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాల ఆవరణంలో శుభ్రం చేసిన టిడిపి నేతలు

**వాకాడు మేజర్ న్యూస్:** మండలంలోని రెడ్డిపాళెం మండల పరిషత్ ప్రాథమిక ఆవరణంలో ప్రహరీకి ఇరువైపులా చెత్త దిబ్బలు, దట్టమైన ముళ్లపొదలు ఉన్నందున పాములు, అనేకమైన విషసర్పలు స్కూల్ లోపలకి వస్తున్నాయని స్కూల్ టీచర్ చెప్పడంతో రెడ్డిపాళెం టీడిపి నాయకులు మల్లాపు వేంకటాద్రి మల్లాపు ప్రదీప్ సమక్షంలో స్కూల్ ఆవరణంలో పరిశుభ్రం చేశారు.



## బల్లవోలు గ్రామంలో రెవెన్యూ సదస్సు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం,బల్లవోలు గ్రామంలో చిల్లకూరు మండలం తహశీల్దార్ కె.శ్రీనివాసులు అధ్యక్షతన, తెలుగుదేశం పార్టీ నాయకులు దువ్వూరు కృష్ణా రెడ్డి,దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో ప్రజలు అర్జీలను అధికారులకు ఇవ్వడం జరిగింది. ప్రతి అర్జీదారులకు న్యాయం చేకూస్తామని,ప్రతి సమస్యకు పరిస్కారం చూపుతామని తహశీల్దార్ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న అన్నీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలో త్రాగునీరు, వీధిలైట్లు,రోడ్లు మొదలైనవి ఎక్కడా కూడా



సమస్య రాకుండా చూస్తామని దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. బల్లవోలు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న భూ సమస్యలు, గృహ నిర్మాణ స్థలాల కోసం,గృహ నిర్మాణాల మంజూరు కోసం పింఛన్లు కోసం ఎక్కువగా ప్రజలు అర్జీలు ఇచ్చారు.రైతులకు డ్రిప్ ఇర్రిగేషన్ పైపులు తదితర పరికరాలను అందజేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి.రోడ్ల విషయంలో కూడా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. స్పెషల్ గ్రీవిన్స్ లో భాగంగా వెంకటాచలం హైమావతి అనే మహిళకు ఒక్క రోజులో కుల ధ్రువీకరణ సర్టిఫికెట్‌ను తహశీల్దార్ శ్రీనివాసులు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పూర్ణచంద్ర, మండల సర్వేయర్ మల్లికార్జున రావు, విఆర్వోలు గిరీష్, ఉదయ్, రామ చంద్రయ్య, తెలుగుదేశం పార్టీ నాయకురాలు చెరుకూరు పద్మజ,చెరుకూరు వెంకటకృష్ణయ్య, ఎం.పీ.టీ.సీ సరితా, చంద్రా రెడ్డి, దువ్వూరు రామచంద్రారెడ్డి, చాకిరి లక్ష్మీ నరసింహం, వేణుగోపాల్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, సుధాకర్, జోగి అంకయ్య, ఏంబేటీ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వము రైతుల కోసం రెవెన్యూ సదస్సులను ప్రవేశపెట్టిందని ఈ కార్యక్రమాన్నిరైతు లందరూ సద్వినియోగం చేసుకోవాలని టిడిపి సీనియర్ నాయకుడు దువ్వూరు వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం వాకాడు మండలం రెవెన్యూ గ్రామాలైన పొళ్ల కండ్రిక, పులికొర్రు బాలిరెడ్డిపాలెం సచివాలయంలోని సర్పంచ్ రమణమ్మ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిడిపి సీనియర్ నాయకుడుదువ్వూరు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ బాలిరెడ్డిపాలెం గ్రామంలో ఉన్నటువంటి రైతులకు సంబంధించిన భూ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరారు. తాసిల్దార్ రామయ్య మాట్లాడుతూ రైతులకు ఎలాంటి భూ సమస్యలు వచ్చినా రెవిన్యూ సదస్సులో భూ సమస్యల మీద అర్జీ



ద్వారా సమర్పించుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శకుంతల, వీఆర్వో పోలయ్య, వివిధ శాఖల సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శనీయం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శనీయమని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. తొట్టంబేడు



మండలం గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి ఆమె అన్నారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారన్నారు. సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడవాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి.చెంచయ్య, గణిత ఉపాధ్యాయులు మునీశ్వరరెడ్డి, ఈశ్వరరెడ్డి, రమాదేవి, భాస్కరయ్య, శ్రీకర్, ఢిల్లీబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగమ్మ మృతికి హరికృష్ణ సంతాపం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురు కుప్పం మండలంనకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డివిఎన్ఆర్ కండిగ మాజీ ఉపసర్పంచ్ సుబ్రహ్మణ్యం తల్లి రంగమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్సీపి నియోజవర్గ సీనియర్ నాయకులు మాజీ మంత్రి కుతూహలమ్మ తనయుడుహరికృష్ణ. వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి ధనంజయ రెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకుని రంగమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మాజీ



ఎంపీటీసీ గురావారెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, సుబ్ర మణ్యం, గురుస్వామి, వడివేలు, పరమేశ్వర రెడ్డి, రామ చంద్రయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న బొజ్జల బృందమ్మ

### ప్రత్యేక ప్రతిభావంతుడైన.. కళాకారుడు పి.చరణ్‌ను దత్తత తీసుకున్న బొజ్జల బృందమ్మ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్‌పిబిఎస్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల శుక్రవారం నిర్వహించిన జిల్లా మెగా సైన్స్ ప్రదర్శనలో ఆర్‌పిబిఎస్ జడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్న ప్రత్యేక ప్రతిభావంతుడైన చరణ్ విద్యార్థి శివుని ధ్యానం చేస్తూ అత్యంత అద్భుతంగా నృత్యం చేశాడు. ఈ నృత్యాన్ని తిలకించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఆ చిన్నారిని నృత్యాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. మహా అద్భుతంగా నృత్యం చేశాడంటూ ఆ విద్యార్థిని కొనియాడుతూ అతనికి ప్రశంసా పత్రంతో పాటు సైన్స్ ఎగ్జిబిషన్ చెందిన చిత్రపటాన్ని బహుకరించి రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. బొజ్జల



బృందమ్మ మాట్లాడుతూ చరణ్ తను ఓ ప్రత్యేక ప్రతిభావంతుడైన, అతను మనోధైర్యంతో శివుని ప్రార్థిస్తూ అతను చేసిన నృత్యం తనను ఆకట్టుకుందని, ఇంతటి ప్రతిభఉన్న చరణ్‌కు కావాల్సిన ఆర్థిక సహాయంతో పాటు, అతని విద్యాభ్యాసానికి కావలసిన పూర్తి ఖర్చు తనే భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే : ఎంపీ



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, కుల వివక్ష, పితృస్వామిక పీడలపై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వం కోసం పోరాటమనే ఆయుధాన్ని ధరించిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకున్న తరుణంలో.. మహిళా ఉపాధ్యాయులందరికీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. జ్ఞాన జ్యోతి సావిత్రి బాయి పూలే ఆశయాల సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ దగ్గుమళ్ళ ఈ సందర్భంగా పూలే దంపతుల సేవలను, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మక మైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని ఆయన గుర్తు చేశారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

సావిత్రిబాయి ఆశయాలను సాధించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎంపీ పేర్కొన్నారు. మహిళల సాధికారత, ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు అవసరమైన నైపుణ్యాల వృద్ధికి ఎన్డీఏ ప్రభు త్వం ఇప్పటికే పలు కార్యక్ర మాలు చేపట్టిందన్నారు. బీసీలు, బడుగు, బలహీన వర్గాల సామాజిక, రాజకీయ అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.

## శ్మశానవాటికలను పరిశుభ్రంగా ఉంచండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలోని శ్మశానవాటికలను పరిశుభ్రంగా ఉంచాలని, గుంతలుగా ఉన్న రాజన్న పార్క్ రోడ్డు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వ హించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ప్రజలు అందించే వినతుల మేరకు శుక్రవారం పలు ప్రాంతాల్లో అధికారులతో కలసి కమిషనర్ స్వయంగా పరిశీలిం చారు. న్యూ బాలాజి కాలనీలోని శ్మశానం, రాజన్న పార్కు, పక్కనున్న రోడ్డు, గరుడ వారధి అప్ ర్యాంప్ సమీపంలో చేపల విక్రయాలను, దామినేడు వద్ద ఇందిరమ్మ గృహాలను అధికారులతో కలసి పరిశీలించారు.



కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను స్వయంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. న్యూ బాలాజి కాలని శ్మశానంను పరిశుభ్రంగా ఉంచాలని, వచ్చే ప్రజలకు వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించామని అన్నారు. రాజన్న పార్కు వద్ద త్రాకు నీటి వసతి ఏర్పాటు చేయాలని, పక్కనే ఉన్న రోడ్డు గుంతలమయంగా ఉందని, రోడ్డు ఏర్పాటు చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే మూడు రకాల డోర్ నంబర్లను ఉన్నాయని, వాటిని పరిశీలించి ఒకే డోర్ నంబర్ ఉండేలా చూస్తామని అన్నారు. ప్రధాన రహదారి పక్కన, గరుడ వారధి పక్కనే చేపలు విక్రయిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో పరిశీలించి తొలగించామని అన్నారు. దామినేడు ఇందిరమ్మ గృహాలను పరిశీలించామని, ఎన్ని గృహాల్లో నివాసం అన్నారు. ఎవరు కాపురం ఉంటున్నారు, ఖాళీగా ఎన్ని ఉన్నాయని సర్వే చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, తుడ ఇ.ఇ రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డి.ఈ.లు మధు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయుడిపై డిప్యూటీ డీఈఓ విచారణ

### చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల ఆందోళన

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు డివిజన్ పరిధిఓలని ఉడతావారి పాళెం ప్రాథమికోన్నత పాఠశాలలో చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయుడి ఉందంతంపై డిప్యూటీ డిఇఓ సనత్‌కుమార్ విచారణ చేశారు. శుక్రవారం కీచక ఉపాధ్యాయుడి ఉదంతంపై సూర్య ప్రత్యేక కథనం ద్వారా వెలుగులోకి తీసుకువచ్చింది. దీంతో స్పందించిన డిఇఓ కెవిఎన్ కుమార్ విచారణకు ఆదేశించినట్లు తెల్సింది. దీంతో నిర్లక్ష్యం వీడిన డిప్యూటీ డిఇఓ(ఎంఇఓ1), చిల్లకూరు ఎంఇఓ–2 రవూఫ్ పాఠశాలకు వెళ్లి విచారణ నిర్వహించారు. వల్లిపేడు ఉన్నత పాఠశాల నుంచి మహిళా ఉపాధ్యాయినితోపాటు ఉడతావారి పాళెం సచివాలయం మహిళా పోలీస్ కూడ పాల్గొన్నారు. ఈ విచారణ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా ఉపాధ్యాయిని, సచివాలయ పోలీసు చిన్నారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. జరిగిన ఉదంతంపై చిన్నారులు విచారణలో సవివరంగా చెప్పినట్లు తెల్సింది. అయితే ఈ ఉదంతంలో ఎంఇఓ విచారణపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో జరిగిన కీచక పర్వంపై గత నెల 27నే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లగా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ల సమావేశం సందర్భంగా పాఠశాల ఛైర్మెన్ నిలదీయడంతో వెలుగు చూసింది.

దీనిపై చర్యలు తీసుకోవాల్సిన ఎంఇఓ ఉపాధ్యాయుడిని వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేయడం వలనే కాలయాపన చేసినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీనికితోడు తీరప్రాంతంలోని కొందరు ఉపాధ్యాయులతోపాటు తనకు అనుకూలంగా ఉన్న ఉపాధ్యాయులు హాజరు విషయంలోనూ చూసీ చూడనట్లు వ్యవహరించడం వెనుక పలు ఆరోపణలు వినవస్తున్నాయి. కీచక ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై డిఇఓ కెవిఎన్‌కుమార్‌ను వివచరణ కోరగా సంఘటనపై విచారణకు ఆదేవించామని నివేదక వచ్చిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటా మన్నారు. అధే విధంగా మండలంలో ఉపాధ్యాయుల బాధ్యతారాహిత్యంపై విచారించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఈనెల 6, 7 తేదీల్లో ముఖ్యమంత్రి కుప్పం పర్యటనను విజయవంతం చేయాలి

### ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

### రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు: ఎస్పీ





**కుప్పం, మేజర్‌న్యూస్:** జనవరి 6,7 వ తేదీలలో గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కుప్పం ఎంపిడిఓ కార్యాలయపు సమావేశపు మందిరంలో ఈనెల 6,7 వ తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కుప్పం పర్యటన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, కడ పిడి వికాస్ మర్మత్, డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్, సంబంధింత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ నెల 6,7వ తేదీలలో రెండు రోజులు కుప్పంలో పర్యటించ నున్నారని,ఈ రెండు రోజుల పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు శాఖల వారీగా కేటాయించిన విధులను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు రోజుల పర్యటనలో భాగంగా జనవరి 6 వ తేదీ ద్రావిడ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ ద్వారా కుప్పం నియోజక వర్గం గుడిపల్లికి చేరుకోవడం,అనంతరం ద్రావిడ యూనివర్సిటీ సమావేశపు మందిరంలో విజన్ డాక్యుమెంట్ ప్రారంభోత్సవం, తదుపరి అగరం కొత్తపల్లి మహిళల తో ముఖాముఖి, తదుపరి శీగలపల్లిలో ప్రకృతి వ్యవసాయ రైతులతో ముఖాముఖి, తదుపరి కుప్పం గ్రామీణ మండలం నడుమూరులో సౌరవిద్యుత్ పథకం ప్రారంభం, అనంతరం గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీలో రాజకీయ పార్టీ సమావేశం అనంతరం రాత్రికి ముఖ్యమంత్రి ఆర్ అండ్ బి అతిథి గృహంలో బస చేస్తారని తెలిపారు. 7 వ తేదీ ఉదయం టిడిపి కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన వేదిక నుండి ముఖ్య మంత్రి వర్యులు ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్థారని,తదుపరి కంగుంది లో రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ గారి తండ్రి దివంగత పి.ఆర్. శ్యామన్న విగ్రహావిష్కరణ, అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన తదుపరి గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీలో జిల్లా అధికారులతో సమీక్ష అనంతరం ఆర్ అండ్‌బి అతిథి గృహంలో రాత్రికి ముఖ్యమంత్రి బస చేస్తారని తెలిపారు. 8వ తేదీ ఉదయం గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీ నందు ఏర్పాటుచేసిన హెలిపాడ్ ద్వారా రాష్ట్ర ముఖ్య మంత్రి బయలుదేరి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతున్నదని, ఎలాంటి లోటుపాట్లుకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సీఎం పర్యటన కోసం పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. హెలిపాడ్ వద్ద ఆర్ అండ్ బి అధికారులు బ్యారికేడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి వెళ్లే రూట్ మ్యాప్‌లను పక్కాగా సిద్ధం చేయాలన్నారు. శానిటేషన్‌ను నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు, నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు వారి వారి శాఖల ప్రగతి కి సంబంధించిన నివేదికలను సిద్ధం చేసుకోవాలన్నారు.. దీనితో పాటు జిల్లా కు సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని సిపీఓను కలెక్టర్ ఆదేశిం చారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనకు సంబంధించి పటిష్టమైన బందోబస్తు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని భద్రతాపరంగా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేస్తున్నామన్నారు. ఈ సమావేశం లో పి ఆర్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ సి లు చంద్ర శేఖర్ రెడ్డి,విజయ్ కుమార్, జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, డ్వామా, డిఆర్డిఏ పిడి రవి కుమార్, శ్రీదేవి, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ ఇస్మాయిల్,వ్యవసాయ, హార్టిక ల్చర్, పశు సంవర్ధక, సిరికల్చర్ శాఖల అధికారులు మురళి కృష్ణ, మధుసూదన్ రెడ్డి, డా.ప్రభాకర్,శోభ రాణి, డి ఎల్ డి ఓరవికుమార్ సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు కుప్పం,పలమనేరు, నగరి చిత్తూరు,ఆర్డీఓలు శ్రీనివాస రాజు,భవానీ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# అరణియర్‌ను గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

## జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్

**పుత్తూరు, (పిచ్చాటూరు) మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు అరణియర్ ప్రాజెక్టును అందరి సహకారంతో మంచి టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దుతామని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్ అన్నారు. పిచ్చాటూరు అరణియర్ పర్యాటక అభివృద్ధి పనులను జేసీ శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు అరణియర్ జలాశయం గొప్ప వరం అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న టూరిజం డెవలప్మెంట్ పనులను త్వరలో పూర్తి చేస్తామని, ప్రజలకు ఆహ్లాదకర పర్యాటక కేంద్రంగా తీర్చు దిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విజ్ఞప్తి మేరకు పిచ్చాటూరు జూనియర్ కాలేజ్కి సంబంధించిన ప్రహరీ గోడ, అదనంగా తరగతి గదులు కేటాయిస్తామని, బాలికల వసతి గృహానికి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేస్తామన్నారు. రెవిన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను 30 రోజుల్లో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని జేసీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అరణియర్ ఆయకట్టు సంఘం అధ్యక్షులు రవి రెడ్డి, తాహసిల్దార్ రమేష్ బాబు, ఆర్ ఐ సుధాకర్, ఇరిగేషన్ ఏఈఈ లోకేష్వర్ రెడ్డి, వీఆర్వోలు కృష్ణ, ప్రియాంక రెవెన్యూ సిబ్బంది, నాయకులు పద్దు రాజు, జయచంద్ర నాయుడు, శ్రీనివాసులు(చిన్న) డిల్లీ బాబులు పాల్గొన్నారు.




# కాణిపాకం వరసిద్ధుని సేవలో ప్రముఖులు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎస్ హేమ లేఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ గ్రామీణా పరిశ్రమల ఛైర్మెన్ కె కొటేశ్వర చౌదరి వంటి ప్రముఖులు వేరు వేరుగా కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ఎఈఓ రవీంద్రబాబు చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు,అందజేశారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఆలయ మాజీ చైర్మన్ మణినాయుడు, ఐరాల మండల తహిశీల్దార్ కె.మహేష్ కుమాసర్ ఆలయ సూపర్ డెంట్ వాసు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు, ట్టిబాబు చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సూర్య దినపత్రిక

## తెలుగుదేశం నేత లక్కమనేని మధుబాబు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రముఖులచే శుక్రవారం సూర్య దినపత్రిక నూతన సంవత్సరం కేలండర్ ఆవిష్కరించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత లక్కమనేని మధుబాబు శుక్రవారం తన కార్యాలయంలో 2025 సూర్య దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.



# ఫ్రీహెూల్డ్ భూమి లేదంటున్నారు... నా భూమి ఎక్కడుందో చూపండి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గడ్డంవారి పల్లి గ్రామపంచాయతీ, గ్రామ లెక్కల దాఖలా సర్వే నెంబర్ 1/1ఎలో తుమ్మరగుంట మునస్వామి కుమారుడు తుమ్మరగుంట నారాయణ పేరున డి.ఫాం పట్టా నెంబర్ 727/1977 తేది 30-09-1977గా ఇచ్చియున్నారు. ఐతే అప్పటి నుండి అక్కడే భూమిని సాగు చేసుకుంటున్నారు.తన తండ్రి రెవిన్యూ కార్యాలయం లో తలారి గా విధులు నిర్వహిస్తూ మరణించాడు.అప్పుడు అన్నదమ్ముల మద్య భూములు భాగపరిష్కారం కొరకు ఉండి భూములను బీడు పెట్టుకున్నామని,సదరు భూమికి సంబంధించి పట్టాదారు పాసుపుస్తకాలు కూడా ఉన్నాయని,ఆన్ లైన్ వన్ బి కూడా వస్తుందని,ఐతే శుక్రవారం జరిగిన సర్వే కార్యక్రమంలో చౌడేపల్లి మండలం పొదలపల్లికి చెందిన మాజీ సైనికుడు మిద్దింటి రాజశేఖర్‌కు సర్వే నెంబర్ 1/1లో 3ఎకరాలు పట్టాఇచ్చినదని సర్వే చేయడానికి వచ్చారు. ఐతే ఈ సర్వేకు సంబందించి తనకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని తమ్మరకుంట శ్రీనివాసులు అధికారులను ప్రశ్నించగా సదరు అధికారులు నువ్వు ఎక్కడ సాగుచేస్తున్నావో చూపండి అంటూ,మీరు ఎవరికి అమ్మారో నాదగ్గర పత్రాలు కూడా ఉన్నాయని,సాగు చూపాలని అన్నట్లు శ్రీనివాసులు మీడియా ముందు వాపోయాడు.అంతే కాదందోయ్ భూమిని ప్రస్తుతం సాగు చేస్తుంటేనే సర్వే చేస్తామని అన్నట్లు అన్నారని ఆయన వాపోయారు.అధికారులు చెప్పినట్లు అసైన్ మెంట్ భూములను నాలుగైదు సంవత్సరాలు సాగుచేయకుండా వదిలేస్తే భూములు పట్టాలు రద్దుపరిచే విధమైతే మండలం లో అర్ధం భూములకు పట్టాలు రద్దుచేయాల్సి ఉంటుందని,మండలం లో ఎన్నోచోట్ల ఖాళీ భూములు ఉంటే ఇక్కడే సదరు మాజీ సైనికుడికి చూపిస్తున్నారు అంటే దీని వెనక ఏదో జరుగుతుందని,లేదా భారిగా అవినీతి ఆక్రమాలు జరిగి ఉంటాయని ఇట్లే తెలిసిపోతుందని శ్రీనివాసులు వాపోయారు.అంతే కాకుండా సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ధరఖాస్తు చేస్తే అక్కడ స్కెచ్ ఒకరకం ఇచ్చారని,ఇప్పుడు అధికారులు వేరొక స్కెచ్ చూపి సర్వే చేస్తున్నారని,మా భూమి ప్రస్తుతం ఫ్రీ హెూల్డ్ కు వచ్చినదని,సదరు భూమిని లేకుండా చేయడమే ప్రధాన అజెండా గా అధికారులు పనిచేస్తున్నట్లు తేటతెల్లమైనదని,ఇకనైనా నా భూమి ఎక్కడ ఉందో నాకు సర్వే చేయించి చూపించాలని శ్రీనివాసులు అన్నారు.



# శ్రీకాళహస్తిలో వలసజీవిపై దౌర్జన్యం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:**

బతుకు దెరువు కోసం ఊరుగాని ఊరొచ్చిన ఓ వలస జీవిపై దౌర్జన్యకాండ జరిగింది. పానీ పూరీ తిని తీరా డబ్బులివ్వకుండా ఆ బండినే కాలితో తన్ని రోడ్డుపై తోసేసి ధ్వంసం చేసి వెళ్ళాడో పొగరుబోతు. సభ్య సమాజం తలదించుకునే ఈ ఘటన పుచ్చలపల్లి సుందరయ్య భవన్ సాక్షిగా స్థానిక దక్షిణ కైలాసనగర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి పోతే.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ప్రదీప్ కుటుంబం బతుకుదెరువు కోసం పొట్ట చేత పట్టుకుని 20 ఏళ్ల కిందట శ్రీకాళహస్తి పట్టణానికి వచ్చింది. ప్రదీప్ దక్షిణ కైలాస నగర్లో పానీ పూరి బండి పెట్టుకొని తన కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. ఈ క్రమంలో దక్షిణ కైలాసనగర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి పానీపూరి తినేందుకు ప్రదీప్ వద్దకు వచ్చాడు. తీరా పానీ పూరి తిన్నాక డబ్బులివ్వమన్నందుకు బండిని కాలితో తన్ని, రోడ్డుపై తోసేసి ధ్వంసం చేశాడు. అక్కడి నుంచి హుటాహుటిన ద్విచక్ర వాహనంపై పరారీ అయ్యాడు. నిత్యం రద్దీగా ఉండే ఆ మార్గంలో చిరువ్యాపారి బండిని దౌర్జన్యంగా తోసేయడంపై స్థానికులు, పానీ పూరి ప్రియులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత 20 ఏళ్లుగా పానీపూరి బండినడుపుకుంటున్న ప్రదీప్ ఎంతో సౌమ్యుడనీ, అలాంటి వ్యక్తి పొట్ట కొట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనపై సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు విచారణ చేపట్టారు.




# ఇసుక కొరతతో పునాదులకే గృహ నిర్మాణాలు

## జిల్లా కలెక్టర్ స్పందించి గూడలి ఇసుక రీచ్‌లో ఇసుక అందించాలి

**తడ, మేజర్ న్యూస్:**

మండలంలో ఇసుక కొరతతో గృహ నిర్మాణాలు పునాదులకే పరిమితమయ్యాయి అభివృద్ధి కార్యక్రమాలు సైతం ముందుకు సాగడం లేదు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టింది గత ప్రభుత్వంలో ఇసుక కొరతతో అభివృద్ధి కుంటు బడిందని గృహ వినియోగదారులకు ఇసుక అందని ద్రాక్షావలె తయారయిందని భవన నిర్మాణ కార్మికులు పనులు లేకుండా ఇబ్బందులకు గురవుతున్నారని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టారు స్వయంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఇసుక అందుబాటులో ఉండే ప్రదేశాలను గుర్తించి ఇసుక రీచ్ లను ప్రారంభించారు జిల్లాకు మూడు ఇసుక రీచ్ లు అందుబాటులోకి తీసుకొచ్చారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి వినియోగదారుడు మీకు అందుబాటులో ఉండే ప్రదేశం నుండి ఇసుక తీసుకోవచ్చునని ఆదేశాలు జారీ చేశారు కానీ వర్షాలు కురుస్తుండడంతో ఇసుక ఎక్కడా ఎత్తుకునే అవకాశం లేకుండా పోయింది ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన గూడలి ఇసుక రిచ్‌లో ఇసుక తరలించేందుకు అధికారులే అభ్యంతరం తెలుపుతున్నారు ఎవరైనా రీచ్ లో ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

దీంతో తడ మండలంలో ఇసుక కొరతతో గృహ వినియోగదారులు భవన నిర్మాణదారు ఇక్కట్లు అన్ని ఇన్ని కావు ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టిన ఇసుక రీచ్ లో ఇసుక ఎత్తేందుకు అధికారులు అభ్యంతరం తెలపడంతో ప్రజలు ఇబ్బందులకు అన్నీ ఇన్నీ కావు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు స్పందించి గూడలి ఇసుక రీచ్ లో ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని తడ మండలంలోని ఇసుక కొరతను తీర్చాలని తడ మండల ప్రజలు ప్రాధేయ పడుతున్నారు.

## టిడిపి ఇన్చార్జిని కలిసిన
# మేక జామునపల్లి నాయకులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** వనమలదిన్నె పంచాయతీ పరిధిలో జరిగిన చెరువు ఆయకట్ట రైతు ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఏడూరు చెరువు చైర్మన్‌గా ఎల్లప్ప నాయుడు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆయన నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డిని శుక్రవారం రోజున మేక జామనపల్లి టిడిపి నాయకులు ఆర్ ప్రేమ్ కుమార్ నాయుడు దోమలపాటి రఘుపతి నాయుడు కోకా సుధాకర్ నాయుడు ఏ కృష్ణప్ప వీరందరితో కలిసి మర్యాద పూర్వకంగా టిడిపి ఇన్చార్జి నీ కలిసి గజమాల వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఏడూరు చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అదేవిధంగా వనమల దీన్నే పంచాయతీ పరిధిలో పార్టీ బలోపేతం కోసం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కృషి చేయాలని అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సాధించాలని చల్లా రామచంద్రారెడ్డి సూచించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు ఆవుల చోరీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వనమల దీన్నే పంచాయతీలో మూడు ఆవులు చోరీ అయిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది వివరాలులోకి వెళ్తే.. వనమల దీన్నేపంచాయతీలోని మేకల జామునపల్లి గ్రామానికి చెందిన డి.సుబ్రమణ్యం, బి.శంకరప్పకు చెందిన ఆవులను గురువారం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులుఅపహరించకపోయారని ఆవులు విలువ సుమారుగా రూ.2.50 లక్షలు ఉంటుందని, ఈ విషయం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. అదే గ్రామానికి చెందిన రాఘవ, పవన్ కుమార్‌లు తెలిపారు.

## వారాహి గ్రూప్ అధినేత ఆధ్వర్యంలో అన్న వితరణ



**పుంగనూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ముడెప్ప సర్కిల్ నందు శుక్రవారం వారాహి గ్రూప్స్ హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో వేలూరు గోల్డెన్ టెంపుల్ శ్రీపురం వ్యవస్థాపకులు శ్రీ శక్తి నారాయణి అమ్మ 49వ జయంతి వేడుకలు పురస్కరించుకొని పేదలకు అన్న సంతర్పణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలమనేరు బాస్ ఆకుల గజేంద్ర హాజరయ్యారు. కార్యక్రమంలో వారాహి గ్రూప్స్ మెంబర్లు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి తెలుగుగంగ ఈఈకి సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** సూళ్లూరుపేట డివిజను నుంచి శ్రీకాళహస్తి తెలుగు గంగకు బదిలీపై వచ్చిన తెలుగుగంగ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నారెడ్డిని శ్రీకాళహస్తి తెలుగు గంగ కార్యాలయంలో శుక్రవారం పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రైతుల శ్రేయస్సుకు సహకరించాలని ఈ సందర్భంగా వారు ఈఈ రత్నారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళినాయుడు, సీనియర్ కాంట్రాక్టరు నారాయణ రెడ్డి, అధికారులు గుణశేఖర్, వేణు, కృష్ణయ్య, చెంచయ్య, దేశయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా జడ్‌పి హైస్కూల్ పాపనాయుడు పేటలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్ కృష్ణ మాట్లాడుతూ 1931 సంవత్సరంలో మహారాష్ట్ర , సతారలో జన్మించిన సావిత్రి బాయి తన తొమ్మిదో ఏటనే మహాత్మా జ్యోతిరావు పూలేని వివాహమాడి, భర్త సహాయ సహకారాలతో విద్యనభ్యసించారని తెలిపారు. బ్రాహ్మణీయ సిద్ధాంతాలతో నాడు చదువుకు దూరమైన దళిత, బలహీన వర్గాలకు ఆమె సొంతంగా పాఠశాలలు నిర్మించి చదువు చెప్పారని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు చిన్నతనం నుండే సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుతో భూ సమస్యలు పరిష్కరిస్తాం




**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండలంలోని వనమలదిన్నె గ్రామపంచాయతీ పరిధిలో రెవెన్యూ సదస్సును తహసిల్దార్ రాము శుక్రవారం రోజున ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో టీడీపీ నాయకులు చలపతినాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని రైతుల నుండి భూ సమస్యల పరిష్కారం కోసం సుమారు 30 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో భూ సమస్యలు ఏమైనా ఉంటే రైతులు రెవిన్యూ ఆఫీసుల చుట్టూ తిరిగేవారని, అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులే ప్రతి పంచాయతీకి వచ్చి రైతులకు న్యాయబద్ధంగా భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరిస్తున్నారన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన రైతు సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రజలంతా ఈ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ తమ సమస్యల పరిష్కారం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సు కొచ్చిన అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా తాసిల్దార్ రామును కోరుతున్నామన్నారు రైతన్నలు బాగుంటేనే రాష్ట్ర ప్రభుత్వం బాగుంటుందనే నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అంతేకాక పంచాయతీ పరిధిలో భూ రీసర్వే నిర్వహించి పెండింగ్ ఉన్న భూ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామన్నారు. రైతులు సైతం తమ తమ రికార్డులను తమ వద్ద పెట్టుకుని భూమి రిసర్వేలో పాల్గొని పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్న మోహన్ నాయుడు, పెద్ద మోహన్ నాయుడు, గిరినాయుడు, ఉమాదేవి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కిషోరి బాలికల్లో చైతన్యం తెద్దాం

**- శ్రీకాళహస్తి సీడీపీవో శాంతిదుర్గ**





**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** కిషోరి బాలికలల్లో చైతన్యం తెద్దామని శ్రీకాళహస్తి సీడీపీవో శాంతిదుర్గ పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా అభివృద్ధి. శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 'కిషోర వికాసం అనే అంశంపై ఉపాధ్యాయులు. అంగన్ వాడీ కార్యకర్తలు. ఏఎన్‌ఎంలు. మహిళా సంరక్షణ కార్యదర్శులు. వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శాంతిదుర్గ మాట్లాడుతూ కిషోరి బాలికలతో సంఘాలు ఏర్పాటు చేయడమే కిషోర్ వికాసం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కౌమార దశలో బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలికలతో ఇతరులు ఎలా వ్యవహరిస్తున్నారో చూడాలన్నారు. ఎవరైనా చెడుగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులు దృష్టికి తీసుకురావాలని శాంతిదుర్గ కోరారు. సంఘాలు సమర్థవంతంగా పనిచేసే విధంగా చూడడం. కిషోర్ వికాసం టూల్ కిట్ – ఆరోగ్యం, పోషణ, సంరక్షణ, విద్య, సాధికారత, లింగ సమానత్వం, నీరు పారిశుద్ధ్యం పరిశుభ్రత అంశాల పట్ల బాలికలకు అవగాహన కల్పించడం అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంతకుమునుపు తొట్టంబేడు ఎంపీడీవో సురేంద్రనాథ్ కిషోర వికాసం ఆశయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి భారతి, వైద్యాధికారి డాక్టర్ తేజ, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు రాజేశ్వరి, ఉష తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే దేశ అభివృద్ధి సాధ్యమని నిరూపించిన నేత మన్మోహన్



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారత దేశ ఆర్థిక వ్యవస్థ నేడు బలంగా ఉండటానికి, అభివృద్ధి వైపు పరుగులు తీయడానికి ప్రధానమంత్రిగా ఆనాడు మన్మోహన్ సింగ్ గట్టి పునాదులు వేశారని ఆయన లేని లోటు తీరనిదని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. తిరుపతిలోని యూత్ హాస్టల్లో చిత్తూరు జిల్లా తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీలో ఆధ్వర్యంలో శుక్రవారం స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ 2007లో భారతదేశం అత్యధిక జీడీపీ వృద్ధిరేటు 9 శాతం సాధించి ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రెండవ ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలవడానికి మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే కారణమని చెప్పారు. బ్యాంకింగ్ రంగాన్ని, ఆర్థిక రంగాన్ని సంస్కరించడంలో ఆయన చూపిన చొరవ, తీసుకున్న చర్యలు మరువలేనివన్నారు. అలాగే అమ్మకం పన్ను స్థానంలో వ్యాట్ పన్నును ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేసి స్థానికంగా పరిశ్రమల స్థాపనకు, ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి దేశ ప్రధానిగా ఆయన ఎదగడం అందరికీ ఆదర్శప్రాయం అని చెప్పారు. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు, పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ.. భారతదేశం ఆర్థిక సంక్షోభాలకు చిక్కకుండా ముందుకు వెళుతుందంటే అందుకు కారణం మన్మోహన్ సింగ్ తీసుకున్న ఆర్థిక సంస్కరణలై కారణమని చెప్పారు. భారత దేశ రిజర్వు బ్యాంకు గవర్నర్గా సమర్థవంతంగా పనిచేశారని వివరించారు. 14వ దేశ ప్రధానిగా ఆయన దేశ ఆర్థిక వ్యవస్థపై తనదైన ముద్ర వేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటాచలపతి, తలప దామోదర్ రెడ్డి, మురళి, చిత్తూరు శివశంకర్, కళంధర్, జగదీశ్వర్ నాయక్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, బోయన నరేంద్ర, పార్థసారథి, తలారి గోపి, గొడుగుచింత గోపి, చిరంజీవి, తిరుపతి మైనారిటీ విభాగం అధ్యక్షులు కబీర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకే
# యాజమాన్య కమిటీ సభ్యులకు శిక్షణ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా ఎంపికైన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్, నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనుంజయ వర్మ, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు వాటి విధులు బాధ్యతలు, బాలల హక్కుల పరిరక్షణ, పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాల నిర్వహణ విధి విధానాలు పాఠశాల అభివృద్ధి ప్రణాళిక సామాజిక తనిఖీ పరిష్కారాలు అనే విషయంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఏ స్థాయిలో ఉన్న పిల్లలు కచ్చితంగా పాఠశాల విద్యను అభ్యసించాలని ప్రభుత్వ పాఠశాలలో స్టూడెంట్ కిడ్స్ మధ్యాహ్నం భోజనం రాగి జావా చిక్కిలు అందించాలని, రిసోర్స్ పర్సన్లు నగేష్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు విధివిధానాలు తెలిపారు, గిరిబాబు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క అభ్యసనా సామాగ్రి పెంపుదలకు కృషి చేయాలని భార్య అభివృద్ధికి పాఠశాల యజమాని కమిటీ కూడా తోడ్పడుతుందని తెలిపారు, రఘురాం కృష్ణంరాజు మాట్లాడుతూ.. యాజమాన్యం కమిటీ బాలల హక్కుల పరిరక్షణ దోహదపడాలని చట్ట ముల్లంగినకు విద్యార్థులు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో శిక్షణకు 5000 రూపాయలు జనసేన నాయకుడు యుగంధర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, పాఠశాల యాజమాన్యం కమిటీ చైర్ పర్సన్ లు, సిఆర్పిలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా లోకానికి వెలుగురేఖ సావిత్రీబాయి పూలే

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మహిళా లోకానికి సావిత్రిబాయిపూలే వెలుగురేఖ అని నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని నాగిరెడ్డిపల్లి పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి మాట్లాడుతూ వంటింటికికే పరిమితమై విద్యకు దూరమైన మహిళలు ఎదగాలని,చదవాలని, మహిళా అభ్యున్నతి, మహిళల విద్య కోసం పోరాటం చేసి విద్య నేర్పించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ, మాధవన్, రాజేష్ బాబు, ఆంజప్ప, గంగాధర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# సనాతన ధర్మమే మా సిద్ధాంతం

**ప్రతి గ్రామంలో రామరాజ్యం..ప్రతి ఇంటిపై రాముని జెండా**
**రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన వెల్లడి**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** సనాతన ధర్మమే మా లక్ష్యంగా ముందుకు సాగుతామని రాష్ట్రీయ హిందూవాహిని సంఘటన మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రుద్రరాజు శ్రీదేవి రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ప్రెస్‌క్లబ్లో మీడియా ముందు ఆమె మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడుకునే కోణంలో తమ సంస్థ ద్వారా ఎవరు వచ్చినా అందరినీ కలుపుకొని పోతామని తెలియజేశారు. ఇలా వచ్చిన వారిలో రాష్ట్ర యువ అధ్యక్షురాలుగా సంఘంరాజు అశ్విని వర్మ, రాష్ట్ర అధ్యక్షుడుగా వీరనాగ మల్లయ్య,జిల్లా సహాయ కార్యదర్శిగా గుండ్రాజు వెంకటేశ్వర్లుకు పదవులు కట్టబెట్టి హిందూ ధర్మాన్ని కాపాడే దిశలో ముందుకు నడుస్తున్నామన్నారు. ఈనెల 5వ తేదీ హైదరాబాదులో జరగబోయే హిందూసభ కార్యక్రమానికి తామంతా తరలి వెళ్తున్నామన్నారు. అలాగే ఈనెల 19వ తేదీ డెహ్రాడూన్ మరియు శ్రీశైలంలలో జరగబోవు కార్యక్రమాలను కూడా విజయవంతం చేస్తామని తెలియజేశారు.



# భూ సమస్యలకు రెవెన్యూ సదస్సు మంచి అవకాశం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సులు రైతులకు మంచి అవకాశమని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యా నిర్వాహక కార్యదర్శి, బంగారమ్మ పేట సర్పంచ్, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని బంగారమ్మ పేట సచివాలయం నందు కూటమి ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఎస్.ద్వారకానాద్ రెడ్డి అధ్యక్షతన రెవిన్యూ సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. సర్పంచ్ దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల కొరకు ప్రవేశపెట్టిన రీసర్వే కార్యక్రమం ద్వారా ఎవరు భూములు ఎవరు సర్వే చేసారో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత ల్యాండ్ టైట్లింగ్‌యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో తారుమారు ఐన రెవిన్యూ రికార్డులను సక్రమంగా చేసేదానికి,భూ యాజమానులకు భూ హక్కులు కల్పించడానికి ఈ రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా మండలంలో ఉన్న రైతులు అందరూ రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బంగారమ్మపేట సచివాలయంలో జరిగిన రెవిన్యూ సదస్సులో 4 అర్జీలు రావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి, మండల సర్వేయర్ పూజిత, గ్రామ రెవిన్యూ అధికారి వంశీ కృష్ణా రైతులు పాల్గొన్నారు.




# క్యాలండర్ ఆవిష్కరించిన సర్పంచ్

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** శుక్రవారం తుకివాకం పంచాయతీ కార్యాలయంలో సూర్య దినపత్రిక 2025 సంవత్సరం క్యాలండర్‌ను ఆవిష్కరించిన సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి. ఆయన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాస్తవ కథనాలతో ముందుకు సాగుతున్న సూర్యపత్రిక యాజమాన్యానికి పాత్రికేయులకు నూతనసంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**తడ, మేజర్‌న్యూస్:** చదువుల తల్లి, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలని పాముల మిట్ట పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సావిత్రిబా చేసినటువంటి సేవలకి భారతదేశంలో తొలి ఉపాధ్యాయురాలిగా పేద బలహీన వర్గాల చదువుల కోసం అల్ప సంఖ్యాక వర్గాల కోసం నిలబడి పోరాడి రూపురేఖలు మార్చిన విద్య శిల్పి చేసిన సేవలు గూర్చి హెడ్ మాస్టర్ ఉస్మాన్ బాషా తెలియ చేశారు. భారత దేశపు తొలి మహిళా టీచర్‌గా ప్రాముఖ్యత పొందిన చదువులతల్లిని పిల్లలందరూ ఆదర్శంగా తీసుకొని తమ జీవితాల్లో ఉన్నత స్థానాల్లో అధిరోహించాలని చదువు ఒక్కటే మానవ ఉన్నతికి అస్త్రం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాలు దొంగలు అరెస్టు : డీఎస్పీ

**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో మోటార్ సైకిల్ దొంగిలించిన వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుంచి సుమారు 10 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్న వి.కోట పోలీసులు.దాని విలువ 5 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా వేసిన పోలీసులు అనంతరం డిఎస్పి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వి.కోటలో కేజీఎఫ్ బస్టాండ్ సమీపంలో నాకాబంది నిర్వహిస్తున్న పోలీసులను రాబడిన సమాచారం మేరకు దివ్యచక్ర వాహనాలు దొంగతనాలు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తిని అదుపులో తీసుకొని విచారించగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన.వసీం ప్రేమ్ కుమార్ ను అదుపులో తీసుకొని అతని వద్ద 10 మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి ప్రభాకర్ రెడ్డి, సిఐ సోమశేఖర్ రెడ్డి తెలిపారు. వీళ్లంతా తమిళనాడు రాష్ట్రం పేర్నం బోర్డు గుడియాతం ప్రాంతానికి చెందిన వాళ్లు.చిన్నతనం మన యువత జలసాలకు అలవాటు పడి ఇలాంటి వాటిని ఎన్నుకుంటున్నారని. ఆయన చెప్పారు. అలాగే వి.కోట మండల ప్రాంతాల్లో అటు కర్ణాటక తమిళనాడు సరిహద్దు ప్రాంతం ఉండడం వలన గంజాయికి యువకులు అలవాటు పడుతున్నారని దానికి బానిసలు కాకూడదని ఎవరైనా గంజాయి ఎగుమతి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి ప్రభాకర్ రెడ్డి అన్నారు. అదేవిధంగా వి కోట పట్టణంలో సమస్య గల ప్రాంతాల్లో సుమారుగా సుమారుగా 45 సీసీ కెమెరాలు అమర్చినట్లు వెల్లడించారు.పట్టణంలో ఎక్కడ ఏ సమస్య తలెత్తిన వెంటనే పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు ద్వారా మాకు సమాచారం తెలుస్తుందని నిందితులని చాకచకంగా పట్టుకోవచ్చని తెలియజేశారు. సీసీ కెమెరాలు వలన నేరాలు పట్టణంలో తగ్గే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వి.కోట సీఐ సోమశేఖర్ రెడ్డి ఇన్స్పెక్టర్ బాబులను అభినందించారు.




# వాకర్స్ ఇంటర్నేషనల్ 2025 డైరెక్టరీ పుస్తక ఆవిష్కరణ



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** శుక్రవారం స్థానిక కేశవాయనగుంటలోని గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల మైదానంలో 2025 వాకర్స్ ఇంటర్నేషనల్ డైరెక్టరీ పుస్తకాన్ని గోవిందరాజ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు ఆర్కాట్ కృష్ణప్రసాద్,కోనేటి రవిరాజు,గోపిప్రసాద్ ఆవిష్కరించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వాకర్స్ ఇంటర్నేషనల్ వారు నిర్వహించే కన్వెన్షన్ కార్యక్రమంలో ఏడాది పదవి కాలం పూర్తిచేసిన వాకర్స్ ఇంటర్నేషనల్ వివిధ హోదాలో గల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని వారిచే ప్రమాణస్వీకారం చేయించి నూతన డైరెక్టరీను పొందుపరుస్తారు. ఈ పొందుపరచిన డైరెక్టరీని ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించడం అలవాటుగా వస్తున్నదని తెలిపారు.గోవిందరాజ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు డైరెక్టరీని అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్,మాజీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోనేటి రవిరాజు, కోఆర్డినేటర్ గోపిప్రసాద్,గోవిందరాజ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డివారి ప్రభాకర్ రెడ్డి,కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మాజీ డీస్పీ శంకర్, మాజీ డీస్పీ పోతప్ప, కార్పొరేటర్ ఎస్‌కె బాబు, విజయభాస్కర్ రెడ్డి, షాబుద్దీన్, రఘునాథరెడ్డి, మణి, జీవన్‌లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాని అన్న చాలా మంచోడు.. పక్కనున్న వాళ్లే భ్రష్టు పట్టిస్తున్నారు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:**

చంద్రగిరి శాసనసభ్యుడు పులివర్తి నాని నూటికి నూరు శాతం మంచోడని, అయితే..నాని పక్కన ఉన్న నాయకులే తమకు అన్యాయం జరుగుతుంటే,దానిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోకుండా తమను భ్రస్టు పటిస్తున్నారని రామచంద్రపురం మండలం, అనుపల్లి పంచాయితీ, నూతిగుంటపల్లి టిడిపి బూత్ కన్వీనర్ పురుషోత్తం ఆవేదన వ్యక్తం చేశారు.



శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో పురుషోత్తం మాట్లాడుతూ ప్రధానంగా ఎమ్మెల్యే నాని చుట్టూ ఉండే నాలుగు స్తంభాల లాంటి నాయకులు (ఫోర్ పిల్లర్స్) వాళ్ల స్వార్ధ ప్రయోజనాల కోసం వారు మాత్రమే బలపడేలా, తమ లాంటివాళ్ళను ఎదగనీయ కుండా తొక్కేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు నాలుగు దశాబ్దాల కాలంగా తాను తెలుగుదేశం పార్టీలో కొనసాగు తున్నానని గతాన్ని గుర్తు చేశారు.ఎంత కష్టపడ్డా తమ లాంటి వాళ్లకు పార్టీలో సహకారం లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే నాని అన్న తమ లాంటి వాళ్ల కష్టాన్ని గుర్తించి,తమను ఆదరించి దగ్గరకు తీసుకోవాలని కోరారు.

# పాఠశాలల అభివృద్ధి ఎస్ఎంసి సభ్యులదే కీలక పాత్ర

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతికి పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసి) కీలక పాత్ర వహించాలని మండల విద్యాశాఖ అధికారి రాజేంద్రన్, భాస్కర్ నాయుడు అన్నారు. శుక్రవారం పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలల ఎస్ఎంసి సభ్యులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో భాగంగా అభ్యసన ఫలితాలపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాల పనితీరు, విద్యార్థుల అభ్యసన స్థాయి, పాఠశాలలో విద్యార్థుల మరుగుదొడ్ల వినియోగం, ప్రభుత్వ పథకాలు అమలు, విద్యార్థుల హాజరుశాతం వంటి వాటిపై ఎస్ఎంసి సభ్యులు పర్యవేక్షించాలన్నారు. ఎస్ఎంసిలకు ప్రత్యేకమైన మొబైల్ యాప్ రూపొందిస్తున్నామని తెలిపారు. ఎస్ఎంసి సభ్యులు సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లొచ్చని చెప్పారు. అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ , మెరుగైన విద్య నాణ్యత కోసం గ్రాంట్‌లను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా చేయడంపై సభ్యులు చర్చించి చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలను రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి సభ్యులు, సిఆర్పిలు పాల్గొన్నారు.



# పట్టణ ప్రణాళిక విభాగం ప్రజా సమస్యల పరిష్కారానికే ఓపెన్ ఫోరం

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఓపెన్ ఫోరమ్ నిర్వహిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక ఆధ్వర్యంలో ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం తప్పకుండా ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించి, పట్టణ ప్రణాళిక విభాగంలో వచ్చే ఫిర్యాదులు చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. మార్చి నెలాఖరులోపు పెండింగ్‌లో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేనిదే నిర్మాణాలు సాగించకుండా తగుచర్యలు తీసుకోవాలన్నారు. ఆయా వార్డుల పరిధిలో సచివాలయం కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. నగరంలో అనుమతులు లేకుండా యాడ్ ఏజెన్సీలు ఏర్పాటు చేస్తే జరిమానాలు విధించాలని అన్నారు. యాడ్ ఏజెన్సీల బకాయిల వసూళ్లుపై దృష్టి సారించాలని అన్నారు. అనుమతులు లేకుండా నగరంలో జననమరణాలు, పండగల, నూతన వ్యాపారాల బ్యానర్లు ఏర్పాటు చేయకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అనుమతులు ఉన్న వాటిని గడువు దాటితే తొలగించాలని అన్నారు. నగరంలో విచ్చలవిడిగా బ్యానర్లు ఏర్పాటు చేయకుండా ప్రింటింగ్ చేసే వారితో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న టి.డి.ఆర్ బాండ్లు డోర్ నంబర్ కలిగిన వారికి మంజూరు చేసెలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏసిపి బాలాజి, టిపిబిఓలు మధుసూదన్, వంశీ, అన్ని సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి పద్మావతి మహిళ యూనివర్సిటీ సమీపంలో సీతమ్మ నగర్ కూడలిలో బీ.సీ. సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం తదితరులు శుక్రవారం ఉదయం వారి చిత్రపటాన్ని ఆవిష్కరణ చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మేయర్ మాట్లాడుతూ బీసీ ఆణిముత్యం భారతదేశపు మొదటి మహిళ ఉపాధ్యాయిని, ఆశాజ్యోతి, మహాత్మ పూలే ఆశయాలు వరుసరాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. బీసీ సంరక్షణ సమితి సభ్యులు కోరిక మేరకు ఆమె విగ్రహాన్ని ఏర్పాటు కొరకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, బీసీ సంఘర్షణ సమితి సభ్యులు అక్కిపల్లి లక్ష్మయ్య యాదవ్, కేశవులు, సాకం నాగరాజు, సాకం ప్రభాకర్, అశోక్ సామ్రాట్ యాదవ్, మస్తానమ్మ, పెంచలయ్య, మురళి, డిష్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో తీర్థాల వద్ద మెరుగైన సౌకర్యాలపై టీటీడీ ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో తీర్థాలు, ఉపఆలయాల నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై టీటీడీ ఈఓ శ్యామలరావు, అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తిరుమలలోని ఆకాశ గంగ, పాప వినాశనం, చక్ర తీర్థంలలో పార్కింగ్, లైటింగ్, పచ్చదనం, క్యూలైన్లు, సూచిక బోర్డులు, ఉప ఆలయాలలో ప్రసాద దిట్టం, పలు నిర్మాణ పనులు, అభివృద్ధి కార్యక్రమాల చర్చించారు. ఈ కార్యక్రమంలో సీఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో కళ్యాణ కట్ట వెంకట్రామయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశికి సర్వదర్శనం స్లాటెడ్ టోకెన్ల జారీకి పటిష్ట చర్యలు

## టీటీడీ జేఈఓ ఎం.గౌతమి

**తిరుపతి బ్యూరో , మేజర్ న్యూస్:**

వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో భక్తులు శ్రీవారి దర్శించుకునేందుకు వీలుగా జారీ చేయనున్న సర్వదర్శనం టోకెన్ల కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు తిరుపతి జేఈవో ఎం. గౌతమి సూచించారు. తిరుపతి పరిపాలన భవనంలో శుక్రవారం అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. టిటిడి ఈఓ జె. శ్యామలరావు ఆదేశాల మేరకు టిటిడి అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని శాఖల వారీగా ఆమె సూచించారు. 2025 జనవరి 10 నుండి 19వ తేదీ వరకు 10 రోజుల పాటు వైకుంఠ ఏకాదశి దర్శనాల కోసం టోకెన్లు జారీకి ఏర్పాట్లు చేస్తున్నసౌకర్యాలలో అలసత్వం వహించరాదన్నారు. తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లోని కౌంటర్లలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. టిటిడి ఇంజనీరింగ్, విజిలెన్స్, సాంకేతిక సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టోకెన్లు జారీ చేయాలన్నారు. ఈసారి భక్తులకు ఫోటోతో కూడిన స్లిప్ లను జారీ చేయనున్న తరుణంలో ఆధార్ కార్డులను క్రోడీకరించే సమయంలో సాంకేతిక సమస్యలు రాకుండా ఐటీ విభాగం మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.

జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేలా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 90 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 94 కౌంటర్లలో టోకెన్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో టిటిడిలోని సంబంధిత విభాగాలు సమిష్టిగా పనిచేయాలన్నారు. అదేవిధంగా తదుపరి మిగిలిన రోజులకు (13 నుండి 19వ తేదీ వరకు) ఏ రోజు కారోజు ముందు రోజు టోకెన్లను తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో మాత్రమే టోకెన్లు జారీ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, బారీకేడ్లు, షెడ్లు, భద్రత, తాగునీరు, మరుగుదొడ్లు తదితర పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో గోవిందరాజన్, అకౌంట్స్ అధికారి వెంకటరమణ, విజివో సదాలక్ష్మీ, ముఖ్య వైద్యాధికారి డా. నర్మద తదితర అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతికి నిరంతరాయ విద్యుత్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ విద్యుత్ శాఖ అభివృద్ధి సమీక్షా సమావేశం శుక్రవారం సాయంత్రం ఎస్పీడిసిఎల్ ఎస్ఈ సరేంద్ర నాయుడు అధ్యక్షతన జరిగింది. స్మార్ట్ సిటీ అయిన తిరుపతి భవిష్యత్ విద్యుత్ అవసరాలకు అనుగుణంగా పదేళ్ళకు సరిపడ డిపిఆర్‌ను సిద్ధం చేయనున్నట్లు ఎస్ఈ సురేంద్ర నాయుడు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి నెలా మున్సిపల్ కార్పోరేషన్, విద్యుత్, టిటిడి విద్యుత్, ఇంజినీరింగ్ అధికారుల కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించుకుంటే సమస్యలను వెంటనే పరిష్కరించుకునే అవకాశాలు ఉన్నాయని ఆయన ఎమ్మెల్యేకి వివరించారు. నగరంలోని విద్యుత్ పోల్స్ కు ఇష్టానుసారం కేబుల్, ఇంటర్ నెట్ కేబుళ్ళు వేలాడిదీసి ఉన్నారని వీటిని పూర్తిస్థాయిలో తొలగిస్తే తప్ప స్మార్ట్ సిటీగా తిరుపతిని చూడలేమని ఎస్ ఈ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. నగరంలోని ఎనిమిది సబ్ స్టేషన్ల పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు పూర్తయ్యాయని మరో ఎనిమిది సబ్ స్టేషన్ల పరిధిలో పనులు జరగాల్సి ఉందని స్మార్ట్ సిటీ ఎస్ఈ శ్యామ ప్రసాద్ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ప్రజలు చెత్తాచెదారం వేస్తున్నారని దీని వల్ల పలు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు విద్యుత్ అధికారులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుత లోడ్ దృష్ట్యా నగరంలో మరో 15 విద్యుత్ సబ్ స్టేషన్లు అవసరమని వీటికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఎస్ ఈ తెలిపారు. నగరంలో 3లక్షలా 27 వేల విద్యుత్ కనెక్షన్లు ఉండగా నెలకు రెండు వందల మెగావాట్ల విద్యుత్ అవసరమౌతున్నట్లు ఎస్ఈ సురేంద్ర నాయుడు తెలిపారు. రానున్న వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సార్మట్ సిటీగా నగరం మారినందున అంతరాయం లేకుండా విద్యుత్ అందించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద కంచె వేసి ప్రజలు, పశువులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచిత విద్యుత్‌ను అందించాలన్నారు. కార్పోరేషన్ అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం ప్రతి నెలా జరిగేలా చూస్తామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ట్రాన్స్ కో ఎస్ఈ కరుణాకర్, ఈఈలు చంద్రశేఖర్, బాలాజీ, స్మార్ట్ సిటీ ఈఈ చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# పూలే దంపతులు సిద్ధాంతాలను అనుసరిద్దాం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్యానికి పూర్వం భారతీయ సమాజంలో అగ్ర కులాల కబంధ హస్తాలలో నలిగిపోతున్న బడుగు లలో చైతన్యం తీసుకొచ్చి,వారిని నాగరిక ప్రపంచంలో అందరికి సమానంగా జీవించడానికి అవసరమైన విద్యను వారికి అందించి బడుగు బలహీన వర్గాల జీవితాలను అభివృద్ధి పథంలో తీసుకురావడానికి ఎన్నో సాంఘిక ఉద్యమాలను నడిపిన పూలే దంపతులు సిద్ధాంతాలను అనుసరిద్దాం అని తెలుగుదేశం పార్టీ,బిసి విభాగం,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పిలుపునిచ్చారు. సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు,రచయిత్రి అయిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక పూసల వీధి కూడలిలో స్వర్గీయ క్రాంతిజ్యోతి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి. 'మనకున్నది ఒకే ఒక శత్రువు, ఆ శత్రువే అజ్ఞానం. విద్యావంతులమై ఆ శత్రువుని తుదముట్టించడమే మన లక్ష్యం' అని శ్రీమతి పూలే నినదించారు.మహిళల జీవితాల్లో విప్లవాత్మకమైన చైతన్యం తీసుకువచ్చిన ధీశాలి సావిత్రిబాయి. తాను అనుకున్న లక్ష్య సాధన కోసం చివరి శ్వాస వరకు శ్రమించారని కొనియాడారు. సామాజిక పోరాట యోధురాలు సావిత్రిబాయి స్ఫూర్తిని కొనసాగించడమే మనం అర్పించే ఘన నివాళి అని, అసలైన సామాజిక న్యాయం అనేది అణగారిన వర్గాలకు చెందిన వారికి తెలుగుదేశం పార్టీ స్థాపన తోనే అందుబాటులోకి వచ్చిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ గుర్తింపుకు నోచుకోని ఎన్నో వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించడంతో పాటు వారి యొక్క సర్వతోముఖాభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘన చరిత్ర అని కొనియాడారు. మహాత్మా జ్యోతీరావు పూలే దంపతుల స్ఫూర్తితోనే తెలుగుదేశం పార్టీ స్థాపించబడి,



బిసి లకు అండగా నిలిచిందని, నాటి యన్టీఆర్ తో మొదలుపెట్టి, నేడు చంద్రబాబు నాయకత్వం వరకు బిసి లను అటు రాజకీయంగా,ఇటు ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడపటానికి తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి,బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు రామచంద్రయ్య, బీమాల భాస్కర్,మణి,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా,నూర్ మొహమ్మద్, సులేమాన్, బిసి విభాగం నాయకులు జయశ్యామ్,పూల శేఖర్, శేషు, రమేష్, కృష్ణమూర్తి, వెంకటస్వామి, ప్రభాకర్, గోపీ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి



**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్ :** శ్రీవారి మెట్టు చిరు వ్యాపారస్తులు యూనియన్ (సిఐటియు అనుబంధం) అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించు కొని ఘన నివాళిఅర్పంచడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర, ఐద్వా జిల్లాకార్యదర్శి పి.సాయి లక్ష్మి మాట్లాడు తూ.. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని గొప్ప సంఘసంస్కర్త రచయిత కవయిత్రి అయిన సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శం అని కొనియాడారు.9 సంవత్సరాల వయసులో వివాహం చేసుకున్న భర్త ప్రోత్సాహంతో చదువుకొని ఉపాధ్యాయునిగా మారి అనగారిన వర్గాల మహిళలకు చదువు చెప్పడం జరిగిందని అంతేగాక ఆనాటి సమాజంలో ఉన్న సాంఘిక దురాచారాల ను రూపుమాపణంలో కృషి చేశారు.ఆమె ఆశయ సాధనలోనే చివరికి అసలు బాసారని అలాంటి ఆమె జీవితాన్ని ప్రజలకు విద్యార్థులకు తెలియజేసే ఆమె జయంతిని ఉత్సాహంగా నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జయంతి నాయకులు యుగంధర్, చిట్టి బాబు, మధు, ప్రకాష్, చిరంజీవి పెంచలయ్య, త్యాగవాణీ, ఉమ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేటి మహిళలకు సావిత్రిభాయి జీవితం ఆదర్శం : హెచ్.ఎం కేశవులు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్ :** స్త్రీ విద్య, సాధికారత కోసం జీవితాన్ని త్యాగం చేసిన సావిత్రిభాయి పూలే జీవితం నేటి ప్రతిమహిళకు ఆదర్శం అని డీ.ఎం.పురం ప్రధానోపాధ్యాయులు కేశవులు పేర్కొన్నారు. స్థానిక డీఎం పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన సావిత్రి భాయి పూలే జయంతి జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ త్యాగరాజు, ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుమతీ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆధునిక భారత చరిత్రలో ఎప్పటికీ ఒక ధృవ తారగా వెలుగొందుతారని సీనియర్ ఉపాధ్యాయిని హరిత సావిత్రి భాయి పూలే జీవిత చరిత్ర విశేషాల వివరించారు. ప్రతి విద్యార్థి బాధ్యతగా చదివి ఉన్నత శిఖరాలను అందుకున్నపుడే సావిత్రి భాయి పూలేకి నిజమైన నివాళి అని ఆంగ్ల ఉపాధ్యాయురాలు సరస్వతి ప్రశంగించారు. సమాజ పరంగా సాంఘీకంగా, సోషల్ మీడియా ఇలా అనేక రకాలుగా నేటికీ స్త్రీ ఏవిధంగా సమస్యలు ఎదుర్కొంటున్నారో హిందీ మాలతి ఆవేదనతో వివరించారు. 1970లకాలంలో నేను 7వ



తరగతి చదువుతో ఒక మహిళగా 1005జిఓలో ఉద్యోగం పొందాను బాగా చదువుకునుంటే ఇంకా మంచి స్థాయిలో ఉండేదాన్ని అంటూ అమ్మాయి చదువు ఆవశ్యకతను రికార్డు అసిస్టెంట్ సుమతీ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రమణ్యం రెడ్డి, వెంకటరమణయ్య, డిల్లి బాబు, చిన్నయ్య చెట్టి, తిరుమల రాజు, రాములు, రంజిత్ కుమార్, సరస్వతి, హరిత, మాలతి, సుమతీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి ఆశయాలను కొనసాగిద్దాం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** భారతదేశంలో తొలి మహిళ ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలేగా మహిళలను ఆదర్శంగా అన్యాయాలను ఎదిరించి అణగారిన మహిళలకు అండగా నిలిచి నిరక్షరాశులకు అక్షరాలుగా మలిచి బాలికలకు వితంతువులకు అభ్యుదయ భావనలను తెలియపరిచింది మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి వదల బృందమ్మ తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ వితంతు వివాహాలను జరిపి సమాజంలో మహిళలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించి వారి అభిమానాన్ని పొందింది. మహిళా అభ్యుదయానికి పాటుబడినగా సావిత్రిబాయి పూలేని స్మరించుకుందాం.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు. మిన్నల్ రవి, ఉమేష్ రావు మోరే, బుజ్జి, పేట బాలాజీ,ముని రాజా యాదవ్,తీర్థం వెంకటేశ్వర్లు, రెడ్డి, దొరై రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 5న ఎస్‌టియు కౌన్సిల్ సమావేశం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) చిత్తూరు జిల్లా శాఖ వార్షిక కౌన్సిల్ సమావేశం 05-01-2025, ఆదివారం ఉదయం 10.00 గంటలకు కార్వేటినగరం కామ్రేడ్ కలికిరి. పవన్ కుమార్ రెడ్డి స్మారక వేదిక( హిందూ ముస్లిం కళ్యాణ మండపం) నందు ప్రారంభమగును. కార్యక్రమం ప్రారంభానికి ముందు ర్యాలీ జరుగును. (వేణుగోపాలస్వామి ఆర్చి నుండి హిందూ ముస్లిం కళ్యాణ మండపం వరకు జరుగుతుంది. జిల్లా కార్యవర్గ సభ్యులు, ముఖ్యంగా మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మీ పరిధిలోని ముఖ్య కార్యకర్తలతో చర్చించి, సన్నద్ధం కావాలి సభ్యత్వ రుసుము, జనరల్ ఫండ్ వెంటనే జిల్లా శాఖకు అందజేయాలి దివంగత ఎస్‌టియు యువ నాయకులు కలికిరి పవన్ కుమార్ రెడ్డి సమస్మరణ కార్యక్రమంతో.. వార్షిక కౌన్సిల్ సమావేశం ప్రారంభమవుతుంది. సమయపాలన పాటించి, క్రమశిక్షణతో.. సమావేశాలను అందరం సమిష్టిగా సమన్వయంతో విజయవంతం చేద్దాం ఈ సమావేశానికి ఎస్టీ సంఘ నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో నాయకులు తెలిపారు.

## ఆపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :** రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ మండల విద్యాశాఖ అధికారులు విజయ కుమార్ మనోజ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు కరణం గిరి బాబు, జిల్లా క్రీడా కన్వీనర్ మాండవ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తమవంతు పాత్రను పోషిస్తుందని తెలియజేశారు.

## వెంకటన్న సేవలో తెలంగాణ రాష్ట్ర మహిళా చైర్‌పర్సన్



**తిరుమల, మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర మహిళా చైర్పర్సన్ నారేళ్ల శారద దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు పట్టువస్త్రంతో సత్కరించారు.

## లోకనాథ్ రెడ్డికి నివాళులర్పించిన నాయకులు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్ :** కార్వేటి నగరం మండలం ఎంఎం విలాసం పంచాయతీ, కొత్త ఇండ్లు గ్రామం లోక నాథరెడ్డి భౌతిక కాయానికి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ డైరెక్టర్ యుగంధర్ పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇతని మృతి పట్ల పార్టీకి తీరని లోటు అన్నారు. వీరి వెంట టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, కార్వేటినగరం ఇంచార్జి అధ్యక్షులు విజయ్ ,వెదురుకుప్పం మండలం జనసేన నాయకులు జయచంద్ర, నియోజక వర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి,జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్,నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై, జనసేన నాయకులు లోకనాథ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**కేవిబిపురం, మేజర్‌న్యూస్ :** మొదటి మహిళా గురువుగా పేరొందిన సావిత్రి బాయి పూలే సంఘసంస్కర్తగా సమాజంలో స్త్రీ విద్యకు ఆధ్యులని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా కెవిబి పురంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ1847 లో ఉపాధ్యాయురాలుగా శిక్షణ పొంది 1848లో భర్త జ్యోతిరావు పూలే తో కలసి పూణేలో అణచివేతకు గురవుతున్న బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించారని తెలిపారు. ఈమె పాఠశాలలకు వెళ్లే దారిలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు, ఆమెను మార్గమధ్యంలో ఆపి అసభ్యకరమైన పదజాలంతో దూషించి, రాళ్లతో దాడి చేసి, పేడ నీళ్లు చల్లి అవమానించే వారు అయినా సరే వెనుకడుగు వేయలేదు తన సంచిలో అదనంగా మరో చీర పెట్టి కెళ్ళి పాఠశాల దగ్గరలో మార్చుకునేవారు. వారు మొక్కవోని దీక్షతో ఎంతోమంది మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో శ్రీకారం చుట్టారు బాల్య వివాహాలను వ్యతిరేకించారు, చిన్న వయసులో వివాహం చేయటం వలన ప్రసవించే శక్తి లేక అనేకమంది బాలికలు ప్రాణాలు కోల్పోతున్నారని, చిన్న వయసులో భర్తలను కోల్పోయిన వాళ్లు వితంతువు లుగా జీవితమే గడపాల్సి వస్తుందని వాదన దృఢంగా వినిపించారు వితంతువులను హీనంగా చూస్తూ గుండు గీయించి తెల్లచీర కట్టించి వారిని అశుభ సంకేతంగా చిత్రీకరించేవారు ఆ దురాచారాన్ని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహించడమే గాక దగ్గరుండి చేయించేవారు వితంతు గర్భిణీ స్త్రీల కోసం 1853లో ఒక గృహాన్ని ఏర్పాటు చేసి వారి బాగోగులు దగ్గరుండి చూసేవారు వితంతు మహిళలకు గుండు గీసే పద్ధతి పోయేందుకు కృషి చేశారు. వరకట్నాన్ని వ్యతిరేకించారు కులాంతర వివాహాలను ప్రోత్సహించారు 1880 లో మహిళా హక్కులను మహిళలకు తెలియజేసేందుకు సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు మహిళా సేవా మండల్ ఏర్పాటు చేశారు.కార్మికులు గ్రామీణ పేదల కోసం జ్యోతిరావు పూలే 52 ఆహా ఆహార కేంద్రాలను తెరిచారు వీటన్నింటిని ఆమె చూసుకునేవారు 1863లో బహిష్కృతులైన తల్లి పిల్లల కోసం శరణాలయం స్థాపించారు ప్లేగు వ్యాధిగ్రస్తుల కోసం ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి వారికి సేవ చేసేవారు జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశో దక్ సమాజ్ ను ఆయన మరణానంతరం ఆమె నడిపారు. ఈ రకంగా సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా నిలబడిన దీరవనిత సావిత్రిబాయి పూలే అభివృద్ధి కోసం తెగువతో నిలబడిన వీర వనిత ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ తను కూడా ఆ వ్యాధికి సోకి 1897 మార్చి 10న శ్వాస విడిచారు సావిత్రిబాయి పూలే ఆమె స్ఫూర్తితో సమాజంలోని స్త్రీలు మహిళా ఉపాధ్యాయులు పనిచేయాలని నాగరాజు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి సావిత్రిబాయి పూలే జయంతి



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ కళాశాలలో సావిత్రిబాయి పూలే 194 వజన్మదినం పురస్కరించుకొని తేది 03-01-2025 న జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి డైరెక్టర్ ఎ కుమార్. ఎంసీఏ-హెచ్ ఓ డి సునీల్ కుమార్. ఏవో సౌందర్య రాజు. ఈశ్వరయ్య. మహిళ అధ్యాపకులు ఎ రోజా. ఎ సాయి కుమారి. బోధన బోధనేతర సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిద్దెల హరి ప్రసంగిస్తూ భారతదేశ తొలి మహిళ ఉపాధ్యా యురాయులు సావిత్రిబాయి జీవిత విశేషాలను, సామాజిక సేవలను మరియు బాలికల విద్యా ప్రాముఖ్యతలను వివరించడం జరిగింది. సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని అలంకరించి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహిళా అధ్యాపకురాలు అయిన ఎ రోజా. ఎ సాయి కుమారిని సన్మానించడం జరిగింది. అనంతరం సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలతో కూడిన వీడియో చిత్ర ప్రదర్శన అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసినది.

## ఓబుల రాజు కండ్రిగ దళితుల బాట ఆక్రమణ తొలగించండి : సీపీఎం

**పుత్తూరు, (పిచ్చాటూరు) మేజర్ న్యూస్:** పిచ్చాటూరు మండలం ఓబుల్ రాజు కండ్రిగ దళితులకు ప్రభుత్వం పంపిణీ చేసిన భూములకు బాటను కొందరు భూస్వాములు ఆక్రమించారని తక్షణమే రెవెన్యూ అధికారులు ఆక్రమణ తొలగించాలని సిపిఎం పార్టీ సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మండలంలోని ఓబుల్ రాజు కండ్రిగ దళితులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దళితులు తమకు ప్రభుత్వం 2011 వ సంవత్సరంలో డికెటి పట్టాలు మంజూరు చేసిందని గోవర్ధనగిరి గ్రామ సర్వే నంబర్ 66, 67 లో పట్టాలిచ్చారని ఈ భూములకు 30 లింకులు బాటను కూడా ఏర్పాటు చేసిందని సదరుబాటను గోవర్ధనగిరి గ్రామానికి చెందిన భూస్వామి ఆక్రమించినట్లు చెప్పారని జనార్ధన్ తెలిపారు. ప్రభుత్వం ఇటువంటి సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో ప్రజలు అర్జీలు ఇస్తున్న కూడా పరిష్కారంలో కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అక్రమార్కులు ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని జనార్ధన్ తెలిపారు. గోవర్ధనగిరి రెవెన్యూలోని సర్వే నంబర్ 66, 67 లో ప్రభుత్వం దళితులకు



ఇచ్చిన భూములను వాటికి వేసిన బాటను భూస్వాముల నుండి తక్షణమే విడిపించి బాటను దళితులకు చూపించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించకపోతే దళితుల ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతారని జనార్ధన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు మండలం నాయకులు రామచంద్రారెడ్డి, నారాయణవనం మండల నాయకులు ముని శంకర్, ఓబుల్ రాజు కండ్రిగ దళితులు పాల్గొన్నారు.



## జెడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి జన్మదిన వేడుకలు

**పాకాల, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాలలో శుక్రవారం పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు నంగా బాబురెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.జడ్పిటిసి కార్యాలయంలో పలువురు అభిమానులు, కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.జన్మదినం సందర్భంగా పద్మజాబాబు రెడ్డికు పుష్పగుచ్చం ఇచ్చి,శ్యాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనాధలకు అన్నం ప్యాకెట్లను మధ్యాహ్నం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పొన్నాలమ్మ ఆలయంలో ధనుర్మాసం పూజలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళ హస్తి పట్టణం పరాశక్తి శ్రీ శ్రీ శ్రీ పానగల్ పొన్నాలమ్మ ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వ హించారు. ఉభయదారులచే అమ్మ వారికి పూజలతో పాటుగా అభిషేకం, అర్చన, నైవేద్యం. అఖండ హారతి జరి గింది. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి




**గూడూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలని గూడూరు పట్టణ మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి ధారా కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. డిమాండ్లు అమలు కి నోచుకోని పక్షంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆయా మున్సిపల్ కార్యాలయంలో వద్ద జనవరి 10వ తేదీన దీక్షల్లో కూర్చోవడం జరుగుతుందని, కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా తెలియజేశారు. కార్యక్రమంలో ఉప కార్యదర్శి సి. హెచ్.రాజేష్, ఉపాధ్యక్షులు ఏ. పెంచల ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్. వెంకట రమణయ్య, సంపూర్ణమ్మ, మణమ్మ, పట్టణ గౌరవాధ్యక్షులు జోగి శివకుమార్, సి.ఐ.టి.యు. నాయకులు పి.శ్రీని వాసులు, బి.వి రమణయ్య, ఎస్.సురేష్, ఏ.ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## బోయకొండలో రాహుకాల అభిషేకం

### - అన్నదానానికి విశేష స్పందన



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి, విశిష్టాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భక్తులు ,ఆలయ కార్యనిర్వాహణాధికారి,ఉపకమీషనర్ జే.ఏకాంబరం,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.అమ్మవారి ఆశిస్సులకోసం వచ్చే భక్తుళకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది.ప్రతి వారము అమ్మవారిచే కోర్కెలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆద్వర్యం లో అన్నదానం నిర్వహిస్తున్నారని,ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు,విరాలాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవణంలో సంప్రదించవచ్చునని,ఇచ్చిన విరాలాళ్ళు కు తగిన రసీదును పొందాలని ఈ.ఓ ఏకాంబరం తెలియజేశారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

### - 20వార్డ్ కౌన్సిలర్ సోమశేఖర్

**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 20వార్డ్ రామచంద్రా రోడ్ అంగన్వాడి సెంటర్ నందు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అందించునటువంటి పౌష్టికాహారం ప్రిస్కూల్ పిల్లలకు బుక్స్ టీడీపి నాయకులు ఆర్ ఆర్ రవి, కౌన్సిలర్ సోము శేఖర్ ల చేతుల మీదుగా అందించారు. పిల్లలకు ఐరన్ సిరప్ వేయడం జరిగింది. మున్సిపల్ కౌన్సిలర్ సోమశేఖర్ మాట్లాడుతూ గర్భవంతులకు మంచి పౌష్టిగా ఆహారం తీసుకోవాలని చెబుతూ అంగన్వాడీ లో ఉన్నవారు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో 20వార్డ్ కౌన్సిలర్ సోమశేఖర్, యూనిట్ ఇన్చార్జ్ ఆర్ ఆర్ రవి గారు 20 వార్డ్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ పాల్గొన్నారు.

## జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 472 అర్జీలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి శుక్రవారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా నేడు 35 గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ రెవిన్యూ సదస్సులలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సంబందిత అధికారులు పాల్గొని విజయ వంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధి కారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 15665 అర్జీలు అందాయని అందులో నేడు 472 అర్జీలు వచ్చాయని అందులో అసైన్మెంట్ ఆఫ్ హౌస్ సైట్స్ పై-27, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -73, క్యాస్ట్ వెరిఫికేషన్-2,మీ సేవ ద్వారా రెవెన్యూ పై-1, రీ సర్వే పై-29, ల్యాండ్ గ్రాబింగ్ పై -6, ఫాం 22ఎ పై -5, ఆర్ ఓ ఆర్ పై -255, ఇనాం పై -2, ఇతర విషయాలకు సంబంధించి 67 వచ్చాయని తెలిపారు. ఈరోజుమరియు ముందుగా వచ్చిన మొత్తం అర్జీలలో 617 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**శాంతిపురం మేజర్ న్యూస్:** శాంతిపురం మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం



మండల ఎస్టియు శాఖ ఆధ్వర్యం లో జాతీయ మహిళా ఉపాధ్యా య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు 35 మంది మహిళా ఉపాధ్యాయిను లకు శాలువాలు కప్పి చిరు సత్కారంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాంతిపురం మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్, తీగల వెంకటయ్య లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మహిళా ఉపాధ్యాయునుల విలువలను చాటి చెప్పారు. అనంతరం ఎస్ టి యు క్యాలెండర్ ను మండల విద్యా శాఖ అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు వెంకట్ కందల , ప్రధాన కార్యదర్శి ప్రహసిత్, మహిళా అధ్యక్షురాలు వాణి , చంద్రిక , మంజుల, నాగేంద్రి, రెడ్డి మంజుల , తేజస్విని , అదనపు ప్రధాన కార్యదర్శి రఘు రాం , జగదీష్ , ఆర్థిక కార్యదర్శి గిరిబాబు, శ్రీనివాసులు, సీనియర్ ఉపాధ్యాయ నాయకులు %ఖ=% వెంకట కుమార్, ఉమాపతి, రాధాకృష్ణ, రమణారెడ్డి , రత్నాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పూడి శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యాయులు సురేష్, భూపాల్ ,అజిత్, ఉపాధ్యాయినులు యువరాణి, సునీత, శివకుమారి, రాధిక ,హేమలత, ప్రియ, సులోచన , ఉషా రాణి, లిఖిత , భారతి, పద్మావతీ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరుపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులు

**కోట మేజర్న్యూస్:** కోట మండలం నెల్లూరుపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



కోట తహసిల్దార్ మాట్లాడుతూ ఈ గ్రామంలో ఉన్నటువంటి భూముల లీజుకు సంబంధించిన ఏమైనా ఇబ్బందులు ఉన్న , పాస్ బుక్కుల్లో ఏమైనా అచ్చుతప్పులు ఉన్న ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించు కోవచ్చు అని గ్రామస్తులకు తెలిపా రు. వీఆర్వో కె.వి.రమణయ్య ఆరు అర్జీలు లిఖితపూర్వకంగా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట తహసిల్దార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నెల్లూరు మోహన్ రెడ్డి, మండల సర్వేయర్ గోపిరెడ్డి, వీఆర్వో రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**తడ, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం ఉదయం ప్రతినిధి శుక్రవారం



సూళ్లూరుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మూమెంట్ 21 పీపుల్స్ మూమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మ దినం వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. మూమెంట్ 21 తిరుపతి జిల్లా కన్వీనర్ అయినటువంటి అక్కరపాక చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమం. మూఢాచార ఆచారాలకు వ్యవహారాలకు అతీతంగా వినూత్న రీతిలో క్రొత్త వరవడిలో కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. చంద్రశేఖర్ మాట్లాడుతూ గత 150 సంవత్సరాల క్రితమే సావిత్రిబాయి పూలే మహిళల హక్కుల పట్ల మహిళల చదువు కోసం సమాజ శ్రేయస్సు కోసం అంతేకాకుండా పీడిత వర్గాల చదువుల కోసం దళితుల అభ్యున్నతికి సమా సమాజ స్థాపన కోసం పాటుపడ్డారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్త్రీశిశు సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి డి శారదాంబ మాట్లాడుతూ ఇప్పటికీ బాల్య వివాహాలు జరుగుతున్నాయి అని అరికట్టాలని తెలియజేసారు. కార్యక్రమం లో మోమెంట్ 21 నాయకులు కార్యకర్తలు డిగ్రీ కళాశాల లెక్చరర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజక వర్గంలో యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యం

**1200 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటన**
**త్వరలో ఐటీ కంపెనీలు చంద్రగిరికి రానున్నట్లు తెలిపిన**
**ఎమ్మెల్యే పులివర్తి నాని**







**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లోని డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, సెర్ప్, హరీప్రామిక శిక్షణా సంస్థ నేషనల్ కెరీర్ సర్వీస్ వంటి సంస్థలతో ఎంప్లాయిమెంట్ ఉద్యోగ కల్పన శాఖ సమన్వయంతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నేత ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్న ఎమ్మెల్యే నాని ఉద్యోగం చిన్నదైనా... పెద్దదైనా ఆత్మస్థైర్యంతో పని చేయాలని తల్లిదండ్రుల కష్టాలలో పాలుపంచుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు,అవకాశం రానివారు నిరాశ చెందకండి త్వరలో మరిన్ని కంపెనీలను పిలిపించి అవకాశం ఇప్పిస్తామన్న మహిళా నేత సుధా రెడ్డి తెలిపారు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నిరుద్యోగ యువతకు తాగునీరు, భోజన వసతి ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే, దేశాభివృద్ధికి యువ శక్తి మూల స్తంభమని ఆయన తెలిపారు

## స్క్రాప్ తరలింపుపై విచారణ జరిపించాలి

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లో గత కొద్దిరోజులుగా అక్రమంగా తరలిస్తున్నటువంటి స్క్రాప్పై సమగ్ర



విచారణ జరిపించాలని శుక్రవారంఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి ఎస్వీ యూనివర్సిటీ రిజిస్టర్ తో వాగ్వాదం చేశారు. ఎస్వియూనివర్సిటీలో కొద్ది సంవత్సరాలు నుండి ఉన్నటు వంటి స్క్రాప్ని అధికారులు వారి యొక్క ఆదాయ వనరులుగా మార్చుకున్నారని, దాదాపు రూ.60లక్షల విలువ ఉన్నటువంటి స్క్రాప్ ని అధికారులు వారి యొక్క లాభాల కోసం కేవలం 8.10 లక్షల ధరకు అమ్మి వేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ఎస్ వి యూనివర్సిటీ లో ఉన్నటువంటి స్క్రాప్ ని ఎటువంటి టెండర్స్ వేయకుండా పేపర్ ప్రకటన లేకుండా అమ్మేయడం యూనివర్సిటీ ఆస్తిని కొల్లగొట్టడం అవుతుందన్నారు. తక్షణమే స్క్రాప్ టెండర్ను రద్దు చేసి సరైన పద్ధతిలో స్క్రాప్ టెండర్ నిర్వహణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ దోపిడీకి కారణమైనటువంటి వారందరినీ వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్ కుమార్,ప్రవీణ్ కుమార్, గుజిరి వ్యాపారుల సంఘం జిల్లా కార్యదర్శి అల్లా బక్షు,వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు ప్రేమ్, భారతీయ దళితవిద్యార్థిసేవా అధ్యక్షులు యుగంధర్, ఓబిసి నాయకు లు తిరుమలేష్ డిమాండ్ చేశారు. స్క్రాప్పై అన్లైన్లో ఈ టెండర్లు లేవు, ప్రొసీజర్ ప్రకారం కమిటీ ద్వారా టెండర్లు నిర్వహించడం జరిగిందని రిజిస్టర్ భూపతి నాయుడు తెలియజేశారు.

## సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి కళాశాలలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పుష్ప ఉపాధ్యాయినీలతో కలిసి మాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళా ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి అన్నారు. రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా అధిక శాతం మహిళలే ఉపాధ్యాయులుగా పని చేయ డం వల్ల బాలికా విద్య వ్యాప్తి చెందిందని ప్రిన్సిపాల్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన బాలికల కొరకు అనేక బాలికల పాఠశాలలు నెలకొల్పి, వారి విద్య కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జన్మదినమైన జనవరి 3వ తేదీని లిమహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని ఆయన తెలిపారు. అనంతరం కళాశాల మహిళా అధ్యాపకులతో ప్రిన్సిపాల్ మాట్లాడు తూ సావిత్రిబాయి పూలే ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేసి బాలిక విద్యను వ్యాప్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ కోటేశ్వరయ్య, వి వీరయ్య : అధ్యాపకులు డాక్టర్ ఆర్ బి వాణిశ్రీ, డాక్టర్ పి సుజన, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వాసవి, డాక్టర్ ఎం షర్మిల, డాక్టర్ ఏ. దేవకి, ఎస్. పద్మావతి,డాక్టర్ సుజల, డాక్టర్ గాయత్రి, సావిత్రి, డాక్టర్ పి. వరలక్ష్మి , గౌరీ, డాక్టర్ వసంత కుమార్ డాక్టర్ జై.కోటేశ్వరరావు తదితరులు మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధిలో ఎస్ఎంసిలదే కీలకపాత్ర

**ఐరాల, మేజర్న్యూస్:** ఐరాల మండలం గవర్నమెంట్ హై స్కూల్ ఐరాల నందు శుక్రవారం పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులతో సమావేశం ఎంఈఓ లు రుశేంద్రబాబు, దామోదర్ నాయుడు, ప్రధానోపాధ్యాయురాలు కోమల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లుగా యుగంధర్ రెడ్డి, సుధాకర్ , గుణసుందరి వ్యవహరించారు. ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయురాలు, రిసోర్స్ పర్సన్లు మాట్లాడుతూ భౌతిక మౌలిక వసతులు పాఠశాలలో మౌలిక కల్పన, విద్యార్థులు హాజరు, విద్య ప్రమాణాలు మెరుగుదల లు ఎస్ఎంసి , తల్లిదండ్రులు భాగస్వామ్యం అతి ఆవశ్యకత అని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఇందులో ఆగస్టు ఎనిమిదో తేదీ న ప్రతి పాఠశాలకు పేరెంట్స్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణకు బడిబయట పిల్లలను బడిలో చేర్చుకుం దాం, మధ్యాహ్నం భోజనం మరింత రుచి, సూచిక విద్యార్థులకు అందించడం మరియు పూర్వ విద్యార్థులు, సామాజికవేత్తలు, పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు యొక్క భాగస్వాములు వంటి అనేక కీలక అంశాలపై ఎస్ఎంసి సభ్యులకు అవగాహన కల్పించ డం జరిగిందన్నారు. అందులో భాగంగా మెగా పేరెంట్ టీచర్స్ కమిటీ మీటింగ్ డిసెంబర్ 7వ తేదీ నిర్వహించి విద్యార్థుల యొక్క పొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు ను తల్లిదండ్రులకు అందించి వారి ప్రగతి సమీక్షించారు. భౌతిక, విద్యాపరమైన అన్ని విషయాలపై పూర్తి అవగాహన కల్పించి దానిలో భాగంగా ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల స్థాయి 65 పాఠశాలలోని ఎస్ఎంసి చైర్మన్లు, టీచర్స్లకు తెలియజేశారు. జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్ లు యుగంధర్ రెడ్డి, సుధాకర్, గుణవతి వీరి యొక్క విధులు బాధ్యతలు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు వివరించారు. ప్రస్తుతం శిక్షణ పొంది ఎస్ఎంసి చైర్మన్లు మరియు టీచర్లు పాఠశాల స్థాయి విద్యార్థుల తల్లిదండ్రులకు, ఎస్ఎంసి సభ్యులకు ఈనెల 4 తేదీనుండి ఏడో తేదీ వరకు శిక్షణ అందించనున్నారని ఎంఈఓలు తెలిపారు.

